NAVARASA TARANGINHY

నవరసతరంగిణి

OR

BEAUTIES OF SHAKESPEARE

AND

KALIDAS

BY

SREE

Ajjada Adibhatta Narayanadas

PRINCIPAL VIZIARAMA GANA PATASALA

VIZIANAGRAM

శ్రీ విజయనగర వాస్తవ్యులగు శ్రీమదజ్జాడాదిభట్ల
నారాయణదాసుగారిచే నాంధ్రీకరింపబడిన షేక్స్పియర్-కాళిదాసుల
కవితా విశేషములు.

ALL RIGHTS RESERVED

1979

First Edition — 1922 Copies 500
Second Edition — 1979 Copies 1,000

Associations which have accorded Financial Aid for the Printing of this Book

ఈ ముద్రణకు కొంత ఆర్థిక సహకారము అందించిన సంస్థలు.

1) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాద్.
Andhra Pradesh Sahitya Academy, Hyderabad.

2) శ్రీ నారాయణదాస శతజయంతి కమిటి, హైదరాబాద్.
Sri Narayana Das Centenary Committee, Hyderabad.

3) రోటరీ క్లబ్, పఠాన్‌కోట్, (పంజాబ్)
Rotary Club, Pathankot, (Punjab).

ప్రకాశకులు :

శ్రీమతి కట్టా శ్యామలా దేవి,
శ్యామలానగర్, గుంటూరు-6.

ముద్రణ :

శ్రీ పి. రామకృష్ణమూర్తి,
మేనేజింగు డైరెక్టరు,
వెల్‌కమ్ ప్రెస్, ప్రైవేట్ లిమిటెడ్., లెస్సన్ శ్రీవిజ్ఞానమంజూష, గుంటూరు-2.

మూల్యము : రు. 80/-



Adibhatla Narayanadas
Principal,
Sri Vijayarama Gajapatirala.
Vizianagram.


DEDICATED

BY

GENEROUS PERMISSION

TO

SRI SRI SRI RAJA MIRZA SRI PUSHAVATI
ALAKH NARAYAN GAJAPATY RAJ
MAHARAJ MANYA SULTAN BAHADUR
MAHARAJA OF VIZIANAGRAM



BY

HIS HIGHNESS'S EVER
LOYAL SERVANT

A. NARAYANADAS

PRINCIPAL

SRI VIJAYARAMA GANA PATHASALA

VIZIANAGRAM.

సీ॥ సాత్వికతపముయు - మ్మత్రపితామహు వలననికలరుఁ
బా-వనచరిత్ర ।
శౌర్యపరాక్రమ - చాతుర్యముల్నికుఁ దాతస్వభావమో-
ధర్మమూ ర్తి ।
బహుజనపోషణ - పరతనీతండ్రినై జమునీకువచ్చెనో -
సదయహృదయ ।
సకలజనప్రియ - చారుధోరణి నీకు సహజసిద్ధమ్మురా - కులదీప ।

పూషవాట్కు-లమునఁ దొల్లి పొడముటరుదు।
నీవలె న్సద్గుణంబుల ప్రోవుభళిర।
తగును నీ పేరు నీ కుమా ధవుని కృపను ।
విజయమందు నారాయణ గజపతీంద్ర ॥

గీ ॥ శ్రీ విజయరామగజపతి జ్యేష్ఠపుత్ర ।
వీరలలితా కుమారీ కుమారశూర ।
ధీరసుకుమార విద్యావతీ కళత్ర ।
రాజకులముఖ్య యలక నారాయణాఖ్య ॥

గీ ॥ కాళిదాస శేక్స్పియరుల కవితలపయిఁ ।
ప్రేమపడెదవుగాన నర్పించినాఁడ ।
ఈకృతిన్దయతోడ నంగీకరించు ।
మలక నారాయణగజేంద్ర యధిపచంద్ర ॥

శ్లో॥ తవదాసాత్మ సంభూతా । న్యనన్య సులభాకృతిః ।
నారాయణ గజపతే । సాహ్యాంధ్రకృతికన్యకామ్ ॥

ఆదిభట్ట నారాయణదాసుడు.

FOREWORD BY

Prof. G. J. SOMAYAJI, Vidwan, M. A; L. T. Kalaprapurna Dr,

Chairman (Retd.) Commission for Scientific and Technical Terminology Ministry of Education

Head of the Dept. of Telugu
Andhra University, (Retd.)
PRABHATAM.
Official Colony
VISAKHAPATNAM-2

(formerly) NEW DELHI
CHAIRMAN. (Academic Sub-Committee Board of Governers Telugu Academy
HYDERABAD

Sri Adibhatla Narayana Das who lived and enjoyed a full life of 81 years (1864–1945) a scholar in Telugu, Sanskrit, Urdu, Persian, Arabic, Dance, Drama Prose, Criticism of literary and social structure, Music, Musicology, ancient Hindu traditional culture had been a Samson and a Solomon in one during his time. Six feet four of height, a hefty constitution, a suntanned colour, standing like a palm, long arms, thick upturned mustache had been natural gifts to him. He could swim the rapid torrents of local rapids with lusty strokes, could defeat any opponent of his age in free wrestling, walk without break a distance of 25 miles without food or drink in the middle and could win any wager in feats of physical strength, and endurance.

At the middle and high school level of education, transplanted from the rural hermitage to the brick and stone structure of Vijayanagaram, he had started with a knowledge of Telugu and Sanskrit as an advantage over his school fellows. He had earlier contacts with the rural bards and the village musicians, whom he held at bay in all contests. At the age of 22 when he completed his matriculation he had established a name for himself in the surroundings as a learned musician, a stage performer, a skilled composer of verse and poetic narration accompanied by music.

He gave up his school education after joining the F. A. class and chose to build up a career as a people's-stage-musical narrator. Packed audiences of all types of people, rural, urban, educated, illiterate, the superstitious, the rational, public servants and private land owners, all of whom highly admired him, rewarded him with gifts of money, apparel, ornaments etc. His perambulations extended to the whole of the Andhra Pradesh, Madras, Mysore, Tamilnadu, Delhi, Utkal and other provinces where also he had been in great demand.

At the age of 40 he had mastered Urdu, Parsee, Arabic, later translated Omar Khayyam into Telugu and Sanskrit, had produced a huge literature consisting of prose works, poetry, musical plays and his fame extended and got established in the whole country.

Before we can assess any one work of any reputed author, it may be advantageous to know his biography and place it, properly in the list of all his works. He has himself given us an autobiography from which we can gather a number of facts and the atmosphere he had to work in, at the time of the production of this particular work. The present work *Navarasatarangini* was first published in 1922, three years exactly after he became the principal of the Music college established by the Maharajah of Vizianagaram. Before this he had been honoured everywhere outside Vizianagaram in Mysore, Madras, Calcutta etc.

At that time there were already two colleges in that place, the Maharajah's English College a first grade institution, and a Sanskrit College where very reputed Pandits taught the various Sastras, Telugu and Sanskrit literature, which had two principals of great name, fame and learning. He did not want to lag behind them, being the principal of the College of Music which had not got a great respect in the estimation of these scholars. Narayana Das was never contented to be a man thought inferior to his

colleagues even to the slightest extent. These scholars must not have been paying the credit he deserved at their hands, and he must have thought of teaching them a lesson by demonstrating his great learning in English, Telugu and Sanskrit both in Literature and language. His method had always been to face the lion in his den and shake him by the mane. An open staggering, frontal attack to deal a fatal blow on his adversaries has been his method.

For this purpose, his proficiency in sematic languages, or his great mastery of the histrionic arts, or his wide popularity with the classes and masses which began in Vijayanagaram, could not provide him with an opportunity. To outshine them in English, Sanskrit, and Telugu, in literary composition, and exhibit his wide learning and stupendous energy, he took up this work.

This present work required a mastery of all the works of Shakespeare, consisting of 37 dramas, the sonnets and other miscellaneous works and all the works of Kalidasa, his 3 dramas, 4 poetic classics and other works which were doubtful in authorship but ascribed to him. The scholars in English, Sanskrit or Telugu whom he knew, had been familiar only with a few of the works of a particular author in that particular language. He made a thorough study of all these works, analysed them, collected the pieces in all of them, amounting to 594 in English and 231 in Sanskrit. All these were classified into the native Rasas, the sentiments of *love, hate, mercy, disgust, fear, Tranquility, gaiety, wonder, energy or vigour, and Benfvolence.*

These have been translated into chaste Telugu Verse mostly free from Sanskrit vocabulary, a stupendous task requiring understanding, analysis, equivalence, and precision, in Vocabulary and persistent labour. In addition he has provided a critical introduction in Telugu of 75 pages comparing the dramatic and poetic Techniques, of both Shakespeare and Kalidasa with also a summary

in prose of the plots, of the dramas etc. A list of all the Dramatic personae, and a glossary of difficult words has been a welcome addition. All this he did collect by himself without any assistance.

The English teachers of the colleges who would always look down upon the oriental scholars and the musicologists, had been familiar with a few of those Shakespeare's plays which were being prescribed for the study in the classes. They had been generally negligent of the others, not to speak of his other works, the sonnets etc., but this gentleman had rummaged all his works and collected the best passages dealing with all sentiments (Rasas). The Sanskrit scholars who had been teaching Kalidasa's works had been reading through a few cantoes of Raghuvamsa or portions of other works, but so far I could know there had been few who had studied the whole of Raghuvamsa or Kumarasambhava. The present work has silenced the sanskrit scholars. The telugu teachers were writing in the kavya style of Telugu replete with Sanskrit vocabulary and had not been accustomed to write simple chaste current native Telugu, even in original composition not to speak of Translations. By using mostly indigenous vocabulary (Accha Telugu) he had silenced them. In this way Sri A. N. Das had been able to silence all the scholars who had been competing with him for gaining the favour of the Maharajah and his courtiers. The Musicians, the Musicologists were no-where before him. His victory had been complete.

Now for the matter and manner adopted in the book much more need not be said as it has been discussed to some extent above. He had selected for translation long passages minutely depicting mental conditions, agonising soliloquies or detailed descriptions and short statements, couplets, pithy sayings, from every one of the works practically from all the chapters or acts. I leave the work of going through the whole work to the reader to select

passages of his liking, and only point out a few examples. Henry VIII ACT III Sc ii no 29 English and its translation on the opposite page in the text. The next passage Act V and Sc iii a couplet. He mentions the sentiment as (Santa Rasa) or gentleness. For (VIRA RASA) however one may read the Nos 66 & 67 of the Rape of Lucrece for a short and a long passage. For (Karunarasa,) Mercy Julius Ceaser 21, 22, Act II Sc iii and Act III Sc ii, For (Sringara) Love As you like it 2, Act III Sc ii 5, Act III Sc vI Merriment (Hasyarasa) As you like it 5, Act II Sc VII 6, Act II) Sc ii. Marvel (Adbhutarasa) Corialanus 34, Act I Sc i. 35 Act II Sc i. Wrath (Raudrarasa) Timon of Athens - 9, Act IV Sc iii, 10, Act IV Sc iii. The above are only a few examples.

The name of the work 'The river of the nine rasas' (sentiments) means that all the nine sentiments as have been accepted by the sanskrit critics, have been illustrated in this book with examples from the works of Shakespeare and Kalidasa in a continuous flow.

With the vast basement of music and dancing, the superstructure of proficiency in many languages, Sri Narayana Das has built a temple for the Goddess of Saraswathy and the tower has been completed by this book, for worshipping the knowledge that is immortal and universal, though couched in different languages.

Visakhapatnam
9—9—78

G. J. SOMAYAJI

Preface

The magnum opus of Sri Adibhatta Narayana Das. *"Navarasa Tarangini"* was originally printed in 1922, 500 copies only which were all distributed by Mr. Das to his friends and admirers. This book was not available for reading public for the last Many years.

The idea of reprinting of this book was initiated by Dr. P. S. R. Appa Rao M. A ; PhD., the then Director, Telugu Academy, Hyderabad & his ambition was to divert some funds left over from the A. N. Das centenery Celebration Committee. (a little over Rs. 2000). Eventually this stupendous task of reprinting this great book was taken up by me, a year back. The original sponsors, who facilitated this task by initially providing funds to begin this work are (1) Andhra Pradesh Sahitya Academy who were kind enough to grant a sum of Rs. 1500. (2) The Secretary Adibhatta Narayanadas Centenary celebration committee Sri Mamidipudi Anandam. M. P. and Chartered Accountant Hyderabad who was kind enough to spare the balance of a little more tean Rs. 2000/- left over after Sri Das's Centenary celebrations in 1965 in its Bank account. (3) Rotary Club Pathankot, who came forward to bear the expenses of binding and promised a decent donation under their community Service programme.

My thanks are specially due to these three bodies who lessend my task in bringing out this useful and great book which is presently out of public reach. Several other friends also have come forward to help the cause and I am thankful to each one of them even though space does not permit me to mention their names individually.

Trust this book will adore the hands of general and literary public interested in the books of Shakespeare & Kalidasa & evince greater interest in making them go deeper in the study of the works of the two world poets-Kindred Souls.

K. Eswara Rao

విషయసూచిక

		పేజి నెం.
వీరరసము	...	3
శాంతరసము	...	61
కరుణరసము	...	127
శృంగారరసము	...	221
హాస్యరసము	...	267
అద్భుతరసము	...	305
రౌద్రరసము	...	465
బీభత్సరసము	...	493
భయానకరసము	...	505
షేక్స్పియరుని నాటకముల సంగ్రహము	...	561
గుర్తుగల శబ్దముల కర్థములు	...	689
తప్పొప్పుల పట్టిక	...	i

దాసభారతీ ప్రచురణములు

1. మేలుజంతి : సంపాదకుడు _ శ్రీ యస్వీ జోగారావు.
2. కచ్ఛపీశ్రుతులు : సంపాదకుడు _ శ్రీ యస్వీ జోగారావు.
3. వ్యాసపీఠము : సంపాదకుడు _ శ్రీ యస్వీ జోగారావు.
4. నాయెఱుక : సంపాదకుడు _ శ్రీ యస్వీ జోగారావు.
5. తల్లివిన్కి : సంపాదకుడు _ ఆచార్య శ్రీ ఓరుగంటి నీలకంఠశాస్త్రి.
6. సంస్కృత శతకద్వయము : _ శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారి తెలుగు & డాక్టర్ శ్రీ "భాను" గారి హిందీ అనువాదములతో.
7. పంచశతి : సంపాదకుడు _ శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు
8. నూఱుగంటి : సంపాదకుడు _ శ్రీ మన్నవ గిరిధరరావు.
9. బాటసారి (పద్యకావ్యము) : సంపాదకుడు _ శ్రీ యస్వీ జోగారావు.
10. దశవిధరాగ నవతి కుసుమమంజరి (సంగీతసాహిత్య ప్రబంధము) :
11. నవరస తరంగిణి
12. సారంగధర

— నారాయణదాస విరచితములు.

13. MONARCH OF RHYTHM - Ganti Sreeramamurty.
14. జగజ్జ్యోతి : శ్రీ పేరి సూర్యనారాయణశాస్త్రిగారి శ్లోకీకరణము
15. THE LIGHTS OF THE WORLDS :
Sri Peri Suryanarayana Sastry.
16. మహాకవి శ్రీ ఆదిభట్ల నారాయణదాస చరిత్రము :
కృతికర్త : శ్రీ యం. వి. ఆర్. కృష్ణశర్మ.

మహాకవి, మధురసరస్వతి, సాహితీరత్నాకర

ఆచార్య శ్రీ యిన్వీ జోగారావు, *M. A., Ph. D.*,

Head, Dept. of Telugu,

Chairman, Bd. of PG. Studies & Faculty of Oriental Learning, A. U, Member of the Andhra University Syndicate & A. P. Sahitya Akadami, Formerly Professor of Telugu, Leningrad University, U. S. S. R.

సహృదయ భూమిక

నాట్య సంగీత సాహిత్యాది నైకకళానైపుణచణుడైన నారాయణదాసుగారు తన రచనలందును ఒక రస ప్రపంచ విరించనుడై రాణించిన మహనీయుడు. ప్రాచ్యపాశ్చాత్య సాహిత్యరాసిక్యపారదృశ్వుడు. సునిశిత వైమర్శిక దృక్పథ సుధూరగామి. ఏపంచిపలక్షణములకు సువిశాల లక్ష్యభూమిగా ఈ సవరసతరంగిణిని పంతరించినారు నారాయణదాసుగారు.

కవితలో విశ్వమును విశ్వములో కవితను దర్శించి తమ కావ్యనాటకములం దొక రసజగత్తును ప్రగల్భింపజేసిన లోకైక మహాకవులు షేక్స్పియరు కాళిదాసులు. వారి సారస్వత మొక మహా సృష్టి. అదియొక అద్భుత రసజగత్తు. వారి అమృత లేఖిని నాశ్రయించి నవరసములు నెట్లు పరిపుష్టములైనవో వైనమువారిగా పటిష్ట ప్రణాళికముగా నిరూపించుటయే ఎతద్గ్రంథ సముద్దేశము. ఇందా మహాకవుల సర్వ కావ్యనాటకములందలి ప్రముఖ పద్యములు, ప్రసిద్ధపంక్తులన్నియు వివిధ రసశీర్షికల క్రింద పింగడింపబడి యెదురుగా తదనువాద మెక్కువగా పద్యములలోను ఎడనెడ వచనములోను చూపబడినది. ఆంగ్లమున కనువాదము మిశ్రభాషయందును, సంస్కృత ప్రాకృతముల కనువాదము అచ్చ తెలుగునందును సాగినది. ఒక భాష ననుపదించు పట్టున ఆ భాషయొక్క పద మొక్కటైన అనువాదమున పడగూడ దని దాసుగారి నియమము. అనువాద మెప్పుడును "ఆహో మూలచ్ఛేదీ తవ పాండిత్య" మ్మను నట్లుండరాదు. మూలపంక్తి పరమార్థమును కరబదర మొనర్ప వలెగాని దానిని మీరి కఠినపాకమున బడరాదు. తాతకు దగ్గులు నేర్పవలెనా ? దాసు గారికి తెలియనివి కావీ సులువులు.

ఈ మహద్గ్రంథమున ఈ బృహద్గ్రంథమున వివిధ మూలపంక్తుల ఆకర సూచనలు, సందర్భ వివరణము, మూలగ్రంథముల ఇతివృత్త సంగ్రహము, అనువాదమునందలి కఠినశబ్దముల కర్థవివరణమును గలవు. వీని యన్నిటికిని మకుటాయ మానముగ నిపులమైన పీఠిక గలదు. అందు కవిత్వము–అనువాదము, ప్రాక్పశ్చిమ కావ్యమర్యాదలు, షేక్స్పియరు విశిష్టత, అనువాద భాష, శ్రవ్య దృశ్య కావ్య తారతమ్యము, హేమ్లెట్–శాకుంతలముల తులనాత్మక పరిశీలనము, రూపకప్రయోజనము, తౌర్యత్రికము, సంగీత సాహిత్యములు, సంప్రదాయము, ఆధునిక యుగము–అస్మద్భాషాస్థితి, కళలు–కవిత్వము, నరుల ఊహాపోహములు, మహాకవుల సందేశము, సత్కావ్య లక్షణము అను అమూల్య విషయములనేక మొక మహా సారస్వత స్రష్టయు ద్రష్టయు నైన మహాభాగుని సూక్ష్మేక్షికతో సమ్యగనుశీలితములై సకల జిజ్ఞాసూపాదేయములై పండితులకుగూడ కనువిప్పు గలిగించునట్లు పరిఢవిల్లుచున్నవి.

ఈ గ్రంథ మెపుడో ఏబదియేండ్ల క్రిందట అచ్చయినది–అదియు శత సహస్రముఖముగా సహృదయ హృదయముల నుద్దీప్త మొనర్పగల దైదువందల ప్రతులుగా. ఎరిగినవారి ఉల్లములెల్ల కొల్ల గొట్టినదయ్యె ఎరుగదగినవారి కెందరికో దుర్లభమై కాలపురుషుని అంతఃపురకాంతవలె కనుమరుగై పోయినది. ఇదిగో ఇపు డీ సహృదయ సార్వభౌము డీ యీశ్వరుని ధర్మమా యని ఆ గ్రంథ జగన్మాతృ దివ్య సౌందర్య దీధితులు సకలాంధ్ర సహృదయ జగత్తుకుచ్చకచ్చకితముగా ప్రసరింప నున్నవి. ఎన్నడెన్నడటంచు నవరసతరంగిణి కోసము అర్రులు చాచుకొనియున్న అస్మదాదుల చిరవాంఛితమున కీ ఈశ్వర సాక్షాత్కారము మోక్షమొసగినది. రసజ్ఞ ప్రపంచ మాయనకు ఋణపడిపోయినది.

యస్వీ జోగారావు.

10-10-79.

నవరసతరంగిణి

పీఠిక

షేక్స్పియరు - కాళిదాసు

తులనాత్మక పరిశీలన :

జగత్ప్రసిద్ధులైన షేక్స్పియర్-కాళిదాసుల కవిత్వమందలి సొగసులు తెలుఁగువారలకుఁ దెలుపఁ దెలిగించినాఁడను. షేక్స్పియరాంగ్లేయభాషలో ముప్పదేడు నాటకములు న్మఱియు నాఱు చిన్న కావ్యంబులు రచియించె. కాళిదాసుఁడు నాల్గునాటకముల న్మఱియు నేడు కావ్యముల నొనర్చెను. కేవల మాంగ్లభాషా పాండిత్యము మాత్రమే కలిగి సంస్కృత మెఱుఁగనివారు షేక్స్పియరు కాళిదాసుని కంటె నెక్కువకవి యనియు, సంస్కృతజ్ఞానముండి యాంగ్లేయభాషా పరిచయము లేనివారు కాళిదాసున్మించినకవి లోకమున లేఁడనియును వాదించుచుందురు. గీర్వాణాంగ్లేయభాషలు రెండుఁగూడఁ దెలిసిన వారి కాసందియ ముండనేరదు. ఇంతకు నొకభాషలోనే యిద్దఱు కవిత్వముచెప్పినపుడు వారల తారతమ్యముఁ దెలుప సులభము కాని వేఱు వేఱు భాషలయందుఁ గవిత నొనర్చినవారల వాసిఁదెల్ప మిక్కిలి వీలుకాదు. భాషాగౌరవమును బట్టి రసోన్నతి యగపడును. రాజునకు మఱియు సేవకునకు నల్లుగు రసము లుపాధిభేదంబుల గౌరవలాఘవము లందుననుటకు సందేహములే దింతకు రాజు మెచ్చినది రంభ యను సామెతయే తారాక్ష్యము. భాషలెల్ల సంస్కృతము తల్లియు రాజువంటిది. రాజల్లెను - లోకులెల్లరన్ భయపడఁ జొచ్చిరి. మఱియు నతఁడు చిఱునవ్వునవ్వెను - జనులంద ఱుల్లాసమందిరి. సేవకునియల్క-గాని, నగవుగాని యంతగా లక్ష్యముసేయఁబడవు. స్వతస్సిద్ధమగు దేవభాష నుదువునపుడు రసోదయమగునట్లు దేశభాష నుదువఁ గానేరదు. పాలకొకరుచి, యద్దియే పెరుఁగు, వెన్న, నేయి,

మాఁగడ, చల్ల మొదలగు వికారము లందునప్పుడు వింతవింత చవు లగు. అందొకదానికొకటి పోల్చి యెద్దియు నెక్కు-వనికాని తక్కు-వని కాని యనరాదు. సంస్కృతము పాలన్ బోలి దేశభాషలను బెరుఁగు మొదలగు వికృతుల నం దెడును. మఱియు నూహ మొదట నొదవి పిదప భాషారూపమున బయలుపడియెనుగాన భాషలతోఁ బనియేమి? యూహల నొండొంటికిఁబోల్చి హెచ్చుతగ్గు లేర్పర్చవచ్చు నన్నచో నదియుఁగూడ పిలుపడదేమన నేయూహల కలవడినవారల కాయూహ లెక్కు-వగ నివాసస్థానములు భోజనపదార్థములు మొదలగువాని వలె రుచించుట యనుభవసిద్ధముకదా! ఇంద్రనీలములవంటి కురు లిచటి వారలకు - మఱి బంగరుచివురుఁబోలిన యెఱ్ఱనికొప్ప హూణులకుం, జల్లని యాదరము మనలో - వెచ్చని యాదరము పాశ్చాత్యులలోను ద్రుంచిపలేదా? ఇట్లు తర్కించినకొలఁది షేక్స్పియర్కాళిదాసుల కవిత్వములలోని వాసి యేర్పర్చ వలనుపడదు. ఏభాషలందైనఁ గవు లు నాఁ బరంగిన వారలలోఁ బరులయూహలం దొంగిలి మచ్చునకు మచ్చువన్ని యుదరపోషణార్థముకాని, పేరెక్కు-టకుఁగాని గ్రంథము లల్లువారు నూటికిఁ దొంబదితొమ్మండ్రు.నిజమైనకవు లేకాలమందైనఁ గడునరుదు. సమాజకవులకు సామాన్యప్రసిద్ధియుం దొంగకవులకెక్కు-డు కీర్తి. కవితారసజ్ఞులు సత్కవులకంఁటఁ గడునరుదు. షేక్స్పియర్కాళి దాసులకన్న నెక్కు-డు కవితాప్రతిభగల కవిశిరోమణులు సామాన్యు లుగ నుపేక్షింపఁబడియుండవచ్చు. కొందఱే యూహలు ద్రాయంబడ కయుఁ, గొందఱే వ్రాతలు బయల్వడకయు, గొందఱే కావ్యంబులు ప్రచురింపఁబడియుఁ గొన్ని హేతువులచే గణింపఁబడకయుఁ బ్రఖ్యాతిఁ గొనఁజాలకున్నవి. పలుగురాడిన మాట పాటి కెక్కు-ఁగనకఁ బైయరు వుర స్సవిశ్వేష్ములుగ నెన్ని వారి నొండొరులతోఁ బోల్చినపుడు నా యభిప్రాయమున నేపాటిది? వారల కవిత్వమందలి సొగసు లేర్పఱుటకు దొరకొనినప్పుడు వేదవాఁ డొకతావున నవరత్నము లపరిమితముగ

నొండొండుమొఱి కన్నడ నెద్దానన్నెనఁ దృష్టిపడ కెద్దియందోఁచక తుదకెవ్వియో కొన్నిమాత్రము తెచ్చుకొనినట్లు, మఱియు నాఁకలిఁ గొనువాఁ డొకదానికన్ననొకటి క్రొంజవులనొప్పి పలుతెఱంగులఁ దుఱంగలించు వంటకంబులు దొరకునెడ నెద్దియుం గడుపునిండఁ దినలేక వచ్చినట్లయ్యె. నాపని అయిరువుర కబ్బములందలి సౌందర్యము కొనియాడ వేనోళ్ళుచాలవు. పున్నమచందురుం జూచినకొలందిఁ దనివితీఱని తీరున వారలం జదివినకొలఁది సంతుష్టిఁబడు. మఱియు ఖగోళములఁగాంచి యానందించి వానిం గూలంకషంబుగఁ దెలియఁజాలనట్లు వారి యూహ లత్యాహ్లాదకరములయ్యెఁ గొన్నిచోట్ల దురవగాహములు. సమగ్రమువలె వారల కవితాశక్తి యపారము. దిగంతరేఖకరణి వారి యుద్దేశము కొన్నితావుల నందీయందకుండును. వారి వాక్సమత్కృతి యనిర్దేశ్యము. సరియె. ఆ మహాకవీశ్వరులు లోకప్రసిద్ధులు. నే వేఱే తెల్పనేల? నిజమగు కవులొకరికొకరు దీడుదీయకుండ్రు. వారిలో నొండొరులఁ బోల్చ వీలుకా దెవనిమట్టుకు వాఁడే ఘనుఁడు.

కవిత్వము—అనువాదము :

రసము చెడనీక యమకపుష్టిగఁ జెప్పుట, సందర్భశుద్ధిగల పదప్రయోగము, స్వతంత్రముగఁ గథనుగల్పించి యపూర్వముగ నూహలం దెల్పుట, యతుకుంచక పద్యములల్లుట, పండితపామరరంజకముగ మృదు మధురోచిత శబ్దంబులం బొందుపర్చుటయుం గవిత్వమున ముఖ్యాంశములు. సర్వసాధారణానుభవము న్యథోచితంబుగఁ దెల్పి జనుల హృదయంబులకెల్ల రసమప్పతిలంజేసి నీతినుద్బోధించుటయే కవితకుఁ దగు ప్రయోజనము. మఱియు నొకభాష యింకొక భాషకు సరిగా మాఱదు. చాల మట్టుహాఁ దెల్పునట్లు మాత్రమే మార్చవచ్చుఁగాని యథాస్థితిగ భాషాంతరీకరణ మసాధ్యము. పుట్టుభాష తల్లి పాలవంటిది. పెట్టుభాష యెంతచదివి యంటించుకొన్ననుఁ బోత పాలనవలె నంతగా నొడలుపట్టదు. ఱాతిభాషపొంకము కూలంకష

ముగఁ దెలియఁబడదు. మఱియు నొక మాతృభాష యొకజన్మదేశ మొకజాతి యొకవయస్సాక స్థితి కలవార లన్యోన్యము సహజముగాఁ దెలిసికొందురు. "ఒకకొంత యొదిగిన సికమీఁద ముడిపువ్వు కొత్తులు దొరయు తాయతులుజుట్టి" యను సీసపద్యపాదమందలి యభిప్రాయము వచ్చునట్టింకొక సీసపద్యపాదము చెప్పుట గాని లేక ఛందస్సు మార్చి చెప్పుటగాని లేక పర్యాయపదంబుల న్దానికర్థము చెప్పుటగాని యంతగా రసము పుట్టింపనేరనపుడు భాషాంతరీకరణమునఁ దద్రసఁ మెట్లుత్పాదిల్లును? మేనమామ పోల్కిగాఁ గొంతవఱకు భాషాంతరీ కరణమున నూహఁ దెల్పఁ బీఁకులాడవచ్చును. విధిప్రేరితుఁడనై పేక్స్పియర్కాళిదాసుల కవిత్వమందు నాయెన్నికకొన్ని భాగసులు సామా సంబునఁ దెలుఁగునందెలిపినాఁడ, నీ యాంధ్రంబున నొకవేళ నంతగా రుచిపొడమనిచో నాంధ్రీకరణమున నాశక్తిలేమిగాని యక్కవీశ్వరుల కొఱంత యేమాత్రము న్దాదని నేఁ దెల్పనవసరము లేదు. పేక్స్పియర్కాళి దాసుల తారతమ్యము కొంతనఱ కీపుస్తకంబున నాంధ్రులకుఁ దెలియఁ గలదని నానమ్మకము. మొగి, యొగి మొదలగుపదంబులు వ్యర్థముగా నదుకవలయుఁగాన యతిప్రాసవర్జ్యంబుగాఁ బద్యములల్లిన భాగుగ నుండుననియు, సర్వజనసాధారణముగాఁ దెలియుఁగాన గ్రామ్యమే కావ్యంబులఁ జెప్పట యుచితమనియు, గణయతిప్రాసముల న్వ్యాకర ణమున్నాని వచనకావ్యములు మాత్రమే చెప్పిన మఱింత సులభబోధ కము లగుననియు కొందఱు నవనాగరకులవలెఁ బల్కుచుఁ గొంత వింతమార్పునకు గారణమగుచున్నారు. సంస్కృతమునఁ తుఁహి, వై, చాదులుం దెనుఁగున నొగిమొగ్గాదులుం బాదపూరణ మాత్రఫల కములయ్యుఁ జిల్లపేకలలోని జోకరుబొమ్మవలె నభీష్టార్థసిద్ధిదాయకము లయి పద్యమును మేఘుబిగింపువలె దృఢపర్చును. గ్రామ్యమమితముగాఁ బలుదేశంబులం బెక్కు తెఱంగులుగ నేఁబట్టి భేదముగనుండుఁగావున సర్వసాధారణముగాఁ దెలియఁబడదు. సుశబ్దప్రయోగము పుణ్య

జనకమని ప్రయోగార్హశబ్దంబులు పరిమితములుగా గ్రంథమునకు నియమింపఁబడియె. గణయతిప్రాసములు నుపమాద్యలంకారములుం జమత్కృతింబుట్టించుచు దృఢధారణమునకు సాహాయ్యముగానేర్పర్చఁబడియె. ప్రాసమో విశ్రమవర్ణనియమమో లేని తెలుఁగుసామెతయే కానరాదు. కావునఁ దెలుఁగుబాసకు మార్దవమువలె తెలుఁగుపద్యములకు యతిప్రాసములు వర్ణధర్మములు, వానివిరుసలతీరున నల్ప ఘ్యములుగాఁ గన్పట్టెడు. కార్యముతోనే ప్రయోజనముగాని కట్టుపాటు లవసరము లేదన్నచో జాతినీతులు, వానివిరుసలు, తలమొల్ల కుడుపులు, భక్ష్యాభక్ష్యవివేకము, పిన్నపెద్ద తారతమ్యము, పాపభీతి, యాస్తిక్యము మొదలగువానితోఁ బనిలేదనవచ్చునా? మన యూహల కందని పుణ్యవిశేషమెద్దియో లోకోపకారార్థ మన్నికట్టుపాట్లయందుఁ బూర్వులచే నుద్దేశింపఁబడియెను. బాల్యావస్థ వార్ధక దశలందు నరుఁ డవస్థా భేదమున నెల్లగతుల మారుచుండియుఁ దా మాఅన ట్లాచారములు న్యాయములు కాలానుసారముగాఁ బ్రవాహపతితములై మాఅుచుండియు మాఅకుంట చిత్రము. భారతమునాటి తెలుంగిప్పటి గ్రంథములందు మాఅుచుండినను మాఅ కాకట్టుపాట్లనే యనుసరించి యుండలేదా? నవనాగరకు లన్నిటనైజేయదలంచు మార్పులెల్ల గావ్యదోషరూపముగా మఱియు గ్రామ్య భాషాకారముగా నిడి వఱుకున్నవే, వారి మార్పుకోర్కె- వ్యర్థము. గానమునకు శ్రుతిలయ లక్ష్యరలేదనియు, భాషకు వ్యాకరణమెందుకనియుఁ, బద్యములు గణ యతిప్రాసనియమ మవసరము లేదనియుం బాడికాని లేక కావ్యములు రచించికాని సార్వలౌకికులు కానేరక గాన కవితలన్మార్చి తెలిసీతెలి యని యభిప్రాయములిచ్చు సంగీతకుతారములుం గవితాభ్రాతలుం గ్రహచారంబున రాజభాషాపండితు లనిపించుకొని యున్నతపదవులం దినమాత్రఁ దమకన్నియుం దెలియునని దురభిమానంబునం బండితమ్మన్యులై విపరీత బుద్ధి న్నవనాగరకాగ్రగణ్యులుగాఁ బ్రభవిష్ణువైన మహాకవి వడయఁగోరి గాఢ కవితా విద్యలకు న్సదాచారములకు న్వేరువిత్తు

లగుచున్నారు. జాతిసాంకర్యము, నాస్తికత, గ్రామ్యభాష మొదలగు పెడత్రోవలు స్వభావసిద్ధముగా లోకములోనే యున్నవి; యొకరు క్రొత్తగా నేర్పర్చనక్కఱలేదు.

పాశ్చాత్యమకావ్యమర్యాదలు :

సంస్కృతమునఁగల కావ్యనిబంధనము లాంగ్లేయభాష కంతగాఁ గానరావు. నాయికానాయక లక్షణము భారతీయకృతులందువలెఁ బాశ్చాత్య కావ్యములఁ గాన్పించదు. మఱియు నశ్లీలాది కావ్యదోషం బులం దనకబ్బములం గనింపకుంట మేక్స్పియరుని దోషముకాదు. క్రొత్తగా నాగరకతం బొందుచున్న యాంగ్లేయభాష కనాదినాగర కతఁగల భారతీయవాగ్గారవ మంతగా లభించకుంట వింతకాదు. కావ్యంబునఁ బిఱుఁదనుటకుఁ బిఱ్ఱయని ప్రయోగింపఁ జెవి కేవకాదా? స్వభావవర్ణన మనుచితముగాఁ చేయరాదు. ముంగురులు వాల్చు పులు ముత్తెపుంబల్వరుస చిఱునగవు తళుకుంజెక్కులు గల మోము న్నిండుచందురునితోఁ బోల్చి వర్ణించునట్లు దినమొల నద్దాని విశే షంబులతో వర్ణించుట సభ్యమగునా ? మోముంగన్నబర్చినట్ల ధో భాగము నగపర్చఁదగునా ? శృంగారమున - స్త్రీపురుషు లొండొ రులం గ్రుచ్చి కౌగిలించుకొని దశవిధచుంబనము లొనర్చుచు గుహ్య భాషితంబులనుచుఁ గామకేళిఁ గావించుట; హాస్యంబున - గోప్యావయ వంబు లగపర్చుచు మోటసూటలు పల్కుట; రౌద్రంబున - నవ యవంబులనఱకుచుఁ బ్రేవ్రలంజెఱకుచు నతికఠోరముగ భాషించుట; బీభత్సంబున-నెత్తురువరదలు ప్రేవులప్రోవులు చొంగ మొదలగు నసహ్యములఁ గన్పర్చుట; కరుణయందుఁ-బలువురుగలసి యొక్క పెట్టున గోలుమని యేడ్చుట, శ్మశానక్రియలు మొదలగు ఘోరములఁ జూపుట; భయానకంబున-మూత్రపురీషోత్సర్జనాభినయమును నాట్య రంగమునఁ బ్రదర్శనార్హ మెంతమాత్రముంగాదు. జుగుప్సాభయ శోకములతో సభాసదుల కాధివ్యాధులు కలుగునట్లు నాటకములు

ముగింపరాదు. రూపకాభినయప్రయోజనము సభ్యుల కుల్లాసపర్చి నీతినేర్పుటగాని జుగుప్సాభయశోకములఁ గల్గఁజేసి కర్తవ్య మెఱిం గించుట కాదు. కుళ్ళుపుండునుండికులకులరాలు పురుగులు వాంతులుఁ విశేచనములు చేసికొనుచుఁ గడనీరసిలి చావసిద్ధముగనున్న మనుష్యుల నోళ్ళపై పుఁడిచి పీఁకి తిను రాబందుముక్కుల క్రన్నేలాడు ప్రేవులు, పూర్ణగర్భవతులం బొడిచి చుట్టుబందున్న లేడ్వఁ గడుపులోని శిశువులం బైకిలాగి కాలఁద్రొక్కుచుఁ బగడీర్చుకొను క్రూరాకారుల క్రూరచేష్టితములుం జూడవేడ్కఁబడు నాచూపులు నవరత్నక్షగిత సింహాసమున సకలజనసమ్మతి నధిష్ఠించు చక్రవర్తులం బరస్పరవద నావలోకన కుతూహలంబుతో నానందంబు మూర్తీభవించునట్లు పెండ్లిపీట నలంకరించిన నవవధూవరులం, దేశోపద్రకారులగు దుష్ట శత్రువుల నిర్జించి పాఱఁ దఱిమి సకలజనరక్షణదక్షులై జయభేరి క్రమోయ నిజనిలయంబుల కేతెంచు వీరమూర్ధన్యుల నాలోకింప నాశించునా? తనతల్లి పినతండ్రిన్మరగి తన తండ్రికిఁ ద్రిసమిడి చంపించిన కారణమునఁ దాఁ బినతండ్రింబొడిచి పగఁ దీర్చుకొని తన్నుంబొడుచుకొని చచ్చుట; ముదురువిటకులాడిం బెండ్లాడి యాపె తనయెడుట విటకానితోఁ జేయు దుశ్చేష్టితంబు కనిపెట్టియు నొక మహారాజేమియు ననఁజాలక నోర్మూసికొని, తుదకాపె తనకొడుకులచే యువరాజుం జంపించి వానిభార్యం జెఱపెట్టించి యాపెకాల్నేతుల న్మఱియు నాల్కన్ ఖండింపించుట మొదలగు తనదుష్కృత్యముల బహిరంగముగా నొప్పుకొని పరునిచేఁ బొడవఁబడఁ జూచుట; తలిదండ్రు లన్న దమ్ములు మొదలగు సన్నిహితబంధువుల క్రాజ్యాభిలాషచే నెన్నియో కుట్రలంబన్ని బండెలిడి చంపుచుం బసిబాలుర హతమొనర్చుచు భర్తలంజంపించి యాదీనవృద్ధవితంతులం బెండ్లాడి విడిచిపెట్టుచు ఘోరకృత్యము లాచరించుచుఁ దుద కొకదుష్టరాజు యుద్ధమునఁ గూలుట మొదలగు నసమంజస కథావిధానములు రంగస్థలమున నభినయించుట కొంత నీతిబోధకమయ్యు సభాసదులకు హృదయగ్లానికరం

బని యెంచియే భరతమునిప్రముఖ నాట్యవేదవిదులు శృంగారవీర రసప్రధానములుగా నాటకము లుండవలయుననియు, సుఖపర్యవసాన యుతములు కావలయుననియు శాసించిరి.

షేక్స్పియరు విశిష్టత

భారతీయాలంకారికు లేర్పర్చిన దోషములు పెక్కు లున్నప్పటి కిని షేక్స్పియరుని కృతులు లోకోత్తరములనుటకే సందియమున్లేదు. షేక్స్పియరునివంటి కవిశిఖామణి సభూతో నభవిష్యతి యనఁదగినది. షేక్స్పియరుని కవిత్వముతో నన్యుని కవితంబోల్చుట సూర్యునితోఁ గరదీపిక సరిచేయుటవంటి దను విచక్షణుల నసడ్డనేయరాదు. తన కావ్యదర్పణంబున జగమునెల్లఁ జూపిన మహానుభావుఁడు భారతీయులలో వ్యాసుఁడు, నాంగ్లేయులలో షేక్స్పియరని నాయభిప్రాయము. భారతము చదివినప్పుడు, షేక్స్పియరుని కృతులన్నియుం బరికించినపుడును నామనసునకు లోకమంతయు నొకపోల్కి స్ఫురించెను.

కావ్యంబులయెడ నెవరి కట్టుబాట్లు వారివి. ప్రాచీన కావ్యపద్ధతి పాశ్చాత్యులకు లేకుండుట యొక కొఱంత యనరాదు. కవితాప్రతిభం బరికించుట ముఖ్యముగాని వారి నియమములు వీరికి లేవని యేవగింపరాదు. సహాయసంపదతోఁ గార్యము నెరవేర్చినవానికన్న నసహాయుఁడై నెగ్గినవాఁడు స్తవనీయుఁడుకదా! శాస్త్రము చదివి సుశిక్షితుఁడై సాగసుగ నిల్లుకట్టిన మానుషశిల్పి చాతుర్యమునకన్న సహజపాండిత్యంబున రమ్యముగఁ జనగూడల్లుకొనిన బంగరుపిచ్చుక నేర్పు శ్లాఘ్యము. సకల భాషాజనని యగు దేవభాషలోఁ గావ్యముఁ జెప్పి లోకుల మెప్పించినవానికన్న దేశభాషలోఁ గబ్బ మొనర్చి జగమున్నంతోమ పెట్టువాఁడు వేయిరెట్లెక్కు డనఁదగు.

తారతమ్యము :

కాళిదాసకృతు లాంగ్లేయభాషకును, షేక్స్పియరుని కావ్యంబులు గీర్వాణభాషకును మార్చినయెడ నా యిరువుర తారతమ్యము

స్పష్టపడు ననియెంచి నాఁకుదోఁచిన కాళిదాసుని మూఁడుపద్యము లాంగ్లేయభాషకును, షేక్స్పియరుని మూఁడుపద్యములు సంస్కృతమునకు న్మార్చినాఁడను :-

షేక్స్పియరు పొగడులు

[గీర్వాణాంధ్రములలో అనువాదము]

మూలము :

To guild refined gold, to paint the lily
To throw a perfume on the violet
To smooth the ice, or add another hue
unto the rainbow, or with taper-light
To seek the beauteous eye of heaven to garnish
Is wasteful and ridiculous excess :

౧ శ్లో॥ వా॥ స్వర్ణే హేమవిలేపనం సమధికే రక్తోత్పలే రంజనం
చూంపేయప్రసవే సుగంధకలనం హ్రైమోపలే స్నేహనమ్
జీవేంద్రస్య శరాసనే సముదితే వర్ణాంతరప్రాపణం
దీపే నార్కరుచిప్రదీపన మతివ్యర్థ ప్రమాహాసాస్పదమ్.

౨ ద్వి॥ బంగరుపూఁత మే-ల్బంగారమునకుఁ,
జెంగలువకు రంగు-చేఁత. నెత్తావి
సురపున్న కెరవు తె-చ్చుట, మంచుగడ్డ
మఱి నున్పు సేయుట,-మఱియొక రంగు
నగవైరి వింట నో-నర్చుట, పట్ట
పగలు వెలింగెడు-భానుని కాంతి
హెచ్చింపఁ జేవ త్తి-నె త్తిపట్టుటయు
నచ్చెరు నగుఁబాటు-నధికము వృథయు.

B. He was a man, take him for all in all
I shall not look upon his like again.

(Hamlet- Act I. Sc ii)

౧ శ్లో॥ సోఽభూత్నుమా న్సర్వధైవ
సంపూర్ణ సుగుణాకరః
నాహం కదాపి వీక్షిష్యే
తస్య ప్రతినిధిం పునః

౨ ద్వి॥ పురుషుఁ డాతండు సం-పూర్ణ గుణుండు
నరయఁ బోవ నికఁ నే-నతనికి సాటి.

C. O, She doth teach the torches to burn bright!
It seems she hangs upon the cheek of night
Like a rick jewel in an Ethiop's ear
Beauty too rich for use, for earth too dear!
So, shows a snowy dove trooping with crow
As yonder lady O'ur her fellows shows.

(Romeo Juliet - Act I-Sc 2)

౧.శ్లో॥ అత్యంతంప్రజ్వలితు మబలా శిక్ష తేఽహో ప్రదీపాన్
రాత్రౌ కాళీశ్రవణ విచలద్రత్న భూషేవ భాతి
సౌందర్యంచానుభవితు మతిశ్రేష్ఠ ముర్వ్యా అమూల్యం
వాయసాఘ్నే చరతి వరటావ త్సఖీమండలే సా.

౨.గీ॥ చిలుకలకొలికి దివిటీల - వెలుఁగనేర్పు
గలిగి వ్రజంబు పగిదిఁ జీ-కఁటిని మెఱయు
నందమంద నత్యధికంబు-నవని కరుదు
కాకులం దంచ యది తోడి-గరితలండ్రు.

D. The world is grown so bad
That wrens make prey where eagles dare not perch

Since every Jack became a gentleman
There is many a gentle person made a Jack

అను.గీ. జగము చెడె, డేగ వాలఁగ సాహసింప
కున్నచో జీనువ యెఱు తిన్నుండె నెల్ల
నీచుఁడున్ ఘనుఁ డౌటచే నెరపఁబడిరి
తక్కువారుగఁ బల్వురు తగు మనుజులు.

. . . . . .

కాళిదాసుని సొగసులు

[ఆంధ్రాంగ్లములలో అనువాదము]

A. మూలశ్లోకము॥

తస్యా శ్యామా శిఖరిదశనా పక్వబింబాధరోష్ఠీ
మధ్యేక్షామా చకితహరిణీ ప్రేక్షణా నిమ్ననాభిః
శ్రోణీభారా దలసగమనా స్తోకనమ్రా స్తనాభ్యాం
యాత్రా స్తే యువతివిషయే సృష్టిరాద్యేవ ధాతుః.

[మేఘ సందేశమ్ - ఉ. భా. 21]

ఆం.పీ॥ పల్చని మైఁదీఁగఁ బరగెడు నెలనాగ,
నడుజవ్వనంబున నదనరుచామ.
సూదిపల్చాలున సొంపగు ముద్దియ,
నిండారఁ బండిన దొండపండు
నగెడు వాతెఱఁ దల నవఁబోడి, సన్నని
కొనుకు లెక్కఁడు మచ్చెకంటి, బెదురు
లేడి చూపుల వన్నెలాడి, లోతైన ఫా
క్కిలిఁ గల్గు చిలుకలకొలికి, పిఱుదు
బరువుమ్మై నడ్చు మెల్లన, వంగు సుంత
చన్నుఁగవ ప్రేఁగుతోఁ జనే యన్నమిన్న

యలరుచుండెడుఁ జెలువల నలుపఁ దలఁచి
నలువ యొనరించు తొలిమచ్చు నాఁగ నెచట

→ She who is there, a lovely and delicate woman of middle-age, sharp toothed, scarlet lipped, tender waisted, gazzle eyed, deep navelled, slow footed on account of heavy loins, slightly bent down by breasts, is like the first female creation of the Creator.

B. శ్లో॥ ఆకారసదృశప్రజ్ఞః, ప్రజ్ఞయా సదృశాగమః
ఆగమై స్సదృశారంభ ఆరంభసదృశోదయః ॥

[రఘువంశము - I - 15]

ఉ.గీ॥ సాగసునకుఁ దగినట్టి తెల్విఁ గలవాఁడు
తెలివికిఁ దగు చదువుల వెలయువాఁడు
చదువులకుఁ దగిన పనిని సల్పువాఁడు
పనికిఁ దగినట్టి పెంపునఁ దనరువాఁడు.

→ He is as intelligent as beautiful, as learned as intelligent, as engaged as learned, as famous as engaged.

C. శ్లో॥ ఆభరణస్యాభరణం ప్రసాధనవిధేః ప్రసాధనవిశేషః
ఉపమానస్యాసి సఖే ప్రత్యుపమానం వపుస్తస్యాః

[విక్రమోర్వశీయము : II-3]

ఉ.కం॥ తొడవులకుఁ దొడవు, వేసం
బుల చందంబునకు వేసముల చందం బో
చెలికాఁడ! దాని యందం,
బలరారెడు భూపు పోల్కి యగుఁ బోలికకున్

→ Ornament of ornaments, decoration of decorations, simile to simile, friend! her beauty is.

షేక్స్పియరుఁడు సహజపండితుఁడు. స్వతంత్రకల్పనాచతురుఁడు. పరుల కట్టుపాట్లకు లొంగక యథేచ్ఛగాఁ గావ్యంబులొనర్చెను. మతి యుం బెక్కు-శబ్దంబులకు నిజేచ్ఛానుసారార్థంబులు వినియోగించెను. కాళీదాసుఁడు ప్రాచీననిబంధనములకు లోఁబడి కృతులొనర్చె. అంతు నాకు లభించిన కావ్యంబులు: 1. రఘువంశము 2. కుమారసంభవము 3. మేఘసందేశము 4. ఋతుసంహారము 5. శృంగారతిలకము 6. పుష్పబాణవిలాసము 7. నలోదయము 8. రాక్షసకావ్యము. నాటకములు : 1. విక్రమోర్వశీయము 2. శాకుంతలము 3. మాల వికాగ్నిమిత్రము 4. ప్రహసనము. షేక్స్పియరొనర్చిన 37 నాట కంబులలోఁ గొన్ని * యతనిని కావనుకొనెదనుఁగాని నిశ్చయము చెప్ప రాదు. వివిధవేషంబుల నొక్కఁడే నొక్కఁడే వివిధావస్థలం దోఁచునటు లొకని సరస్వతి పెక్కు-తెఱంగులు గాన్పించుటకూడ నైజమన వచ్చును. రఘువంశమున నవసానసర్గములు, కుమారసంభవములోని పదవసర్గ మొదలు కడమసర్గలును, మాలవికాగ్నిమిత్రము, నలో దయము, ఋతుసంహారము, శృంగారతిలకము, పుష్పబాణవిలాసము, రాక్షసకావ్యము, ప్రహసనము కాళిదాస కృతులగునా యేమో దేవునకెఱుక. కఠినముగాఁ జెప్పలేడను — నలోదయ రాక్షసకావ్య ములు, స్వభావోక్తి చాలదను — ఋతుసంహార మాలవికాగ్ని మిత్ర శృంగారతిలక పుష్పబాణ విలాసములు, మోటహాస్యము కనుపడదను ప్రహసనంబు నెడమచేతి ప్రాతవలె రఘువంశకుమారసంభవావసాన సర్గలు ప్రచించెనేమో! కాళిదాసుఁడు షేక్స్పియరునివలె స్వతం త్రుఁడుకాఁ డతని కవిత్వ మువాల్మీకివ్యాసకవిత్వముల ననుసరించినది.

*Comedy of Errors, Macbeth, Love's Labour Lost, Merry wives of windsor, Midsummer Night's Dream, Much Ado About Nothing, Othello, Taming of the Shrew, Titus and Andronicus, Troilus and Cressida, Winter's Tale.

భారతీయ గ్రంథములలోని యూహాలన్నియుఁ గలిపినచో షేక్స్పియరుని యూహలగునేమో! ఎన్ని మహానదులు కలసిపాతినను సముద్రమున కొకమూలకు వచ్చునా? సూర్యవంశపాలనపద్ధతి సూర్యకాంతి, గీర్వాణభాషా గౌరవము, భరతవర్షాచారసౌకర్యము, షేక్స్పియరుని కవితాప్రతిభయు నిరూపమానములు. పూర్వులలో వాల్మీకి వ్యాసులు, నవీనులలో జయదేవమాఘభవభూత్యాదులుం గాళిదాసునకు సమానులో లేకధికులోగాని లోకమునందలి కవులలో షేక్స్పియరునకు సమానుఁడుగాని యధికుఁడుగాని లేఁడనవచ్చును. నామట్టుకునాకుఁ గాళిదాసుం జదువునపుడు షేక్స్పియరు - నగరున నున్నపుడు పట్టణమువలె స్ఫురించెను. షేక్స్పియరునిఁ జదువునపుడు కాళిదాసుఁడు మహారణ్యమున్పరిశీలించునెడ నుద్యానవనమువలేఁ దోఁచెను.

అనువాద భాష :

మఱియు నీ గ్రంథమున నాయుపయోగించిన భాషయుం బద్య లక్షణముం బూర్వకవిమతానుసారము. కాళిదాససంస్కృత మచ్చ తెనుఁగునఁ దెల్పినాఁడ. గీర్వాణభాషం దెనుఁగునకు మార్చునపుడు "గమికర్మికృత నైకనీవృత్తుఁడనై" యని యాంధ్రీకరించిన లాభమేమి? ఆంగ్లేయభాష నాంధ్రమొనర్చునెడ నాంగ్లేయభాషాపదముల వాడు శ్లోకము తగదో దేవభాషం దెలిగించునపుడు తత్సమ మట్టుపయోగింప రాదు. మిశ్రకావ్యములం గూడఁ గొండొక యర్థముం దెలుప నచ్చ తెలుఁగునకు శక్తిచాలనప్పుడు మాత్రమే వాడుకలోనున్న తత్సమ ముపయోగింపవచ్చును.

"వడి గోరు వెచ్చ గుబ్బలఁ గ్రమ్మకొగిలి,
గట్టిగ మొదలంటబట్టు మోవి"—అని చెప్పక
"సహసా నఖంపచ స్తనదత్త పరిరంభ,
మామూల పరిపీడితాధరోష్ఠ" మని

సింగారమునకుఁ దగని కఠిన సంస్కృత దీర్ఘసమాసములఁ దెలుఁగు పద్దెము లడమట్టింపరాదు. ఇపు డఱసున్నకుఁ బల్కుబడి లేదు. తెనుఁగున నఱసున్నలు న్నకట లేఖములుగలపదములఁ దెలిసికొనుట ధుస్సాధ్యము. కాని కొన్నికొన్ని ప్రయోజనములంబట్టి పూర్వమతానుసారంబుగ నీగ్రంథమున నఱసున్నలున్, శకటరేఫములు, దంత్యచఛలకుఁ బ్రత్యేక మొదటి పదిపుటలయందున్నట్లు గుర్తులు దెలుఁపబడియెను. మిగిలిన బుద్ధిమంతుఁడు నోటిబిరడఁదీసి చెర్వులోని చేపలు చెక్కిళ్ళికిఁ బోయెనన్నట్లిప్పుడొక పండితమ్మన్యుఁడు కొండకుఁగొండ - యెందుకెన్దుకు - నంపుట కమ్పుట - మంచికిమఞ్చి - యింక కిఱ్ఱాయనియుం దెలుఁగుప్రాతల జంపుచున్నాఁడొహో యేమీ పిదపకాలము! తెనుఁగున లేని ఱకాలు తద్దినము కొనినట్లు తగిలించుకొని గోరంజీఱునది గొడ్డుటంజీల్చునట్లు సులభముగా సున్నతో ప్రాయఁగలిగిన దానికి * ఇ మ్ ఱ్ ఱ్ న్ లం బోధించు వృథాప్రయాసమునకు లేఖకులకు గావింపఁ దగదు.

రూపక నిరూపము :

షేక్స్పియర్కాళిదాసులలోని నాటకములు శృంగారాది నవరసంబులు నీగ్రంథమునఁ బోల్పఁబడియె. కావ్యంబులం గీతగోవిందము వంటి గీతప్రబంధము త్తమము. మాఘమువంటి కేవలపద్యకావ్యము మధ్యమము. శాకుంతలమువంటి గద్యపద్యమిశ్రరూపక మధమము. మొదటిది సంగీతసాహిత్యవిద్యావేత్తల కానందదాయకము. రెండవది కేవల భాషాపండితైకవేద్యము. మూఁడవది పండితపామరోభయనేత్రశ్రోత్రమాత్రరంజకము. మొదటిదాని ప్రచించుటకు వాగ్దేయకారుఁడే తగును. రెండవదానికిఁ గేవల భాషాపండితుఁడు చాలును. మూఁడవది పలువుర వాలకములతోఁ గాని యక్కఱకురాదు. నాటకాంతం కవిత్వ మనుదానికి నాటక రచనమే యుత్తమకవిత్వమని యభిప్రాయమా లేక కవికి కావ్యరచనా శక్తితగ్గినవుడు నాటకరచన

మెనర్చ్ననియా ? నాటకవిరచనములు చెట్టుచేచ్చెడుకాలమునకుం గుక్కమూఁతిపిండె లనఁదగునేమో ! ప్రసూతాన్తము యౌవనమనఁ నయసు చెడుటకుగుర్తు కాన్పుకాదా ? సహజమగు చంద్రబింబముం జూచి యానందించక చిత్రపటమున నద్దాని ప్రతిఁజూచి యలరు వెఱ్ఱి పలెఁ గొమ్మ నుపేక్షించి కొయ్యబొమ్మ న్వలచు వెంగలిమాడ్కి, నుత్తియుఁ బ్రత్యక్షమగు పాలు మాని మనసులోఁ బాల్డ్రావు వెడఁగు తెన్నఁడు, దాఁ బరికించు యథార్థవస్తువుల వాస్తవంబున కానందింపక వాలకంబుల కుల్లాసపడువాఁ డెంతవెఱ్ఱివాఁడో ! ఇప్పటి లోకులసంగతి తెలిసికొనుటకు మోచేతికంకణమున కద్దమట్లు నాటకము చూడనక్కఱలేదు. పూర్వులస్థితి తెలిసికొనుటకు నాటకముల కన్నఁ గవిక్రితేతర గద్యపద్యకావ్యములే లెస్స. ఒకరివేస మొకరూపినచో నపహాస్యాస్పదమగుఁగాని స్వాభావికముగ నుండునా ? కావున నాటక ప్రయోగమునఁ బ్రయోజనములేదు. పూర్ణ గర్భవతియై తనమాటమఱచి తన్ననిరసించు భర్తయెదుట శకుంతల పడిన పాట్లొక పదాఱెండ్లకుఱ్ఱవాఁ డాపెవేషము పూని తెలుపదొరకొన్నటయు నందుకు జనులలరుటయు వెఱ్ఱికుదిరినది రోఁకలి తేరా తలఁ జుట్టుకొనియెద నన్నట్లుండదా ? అట్టి వాలకంబులవలన వెఱ్ఱులకుఁ దప్ప జ్ఞానులకు హృదయంబుల రసముప్పతిలునా ? తనతల్లి న్మరిగి తన తండ్రికి విసమిడి చంపించిన తనపినతండ్రి యెదుటనున్నప్పు హేమ్లెట్ యొక్క ముఖవైఖరి యెట్లుండునో మన యూహకే యందనప్పు వేషముచేఁ దెలుపఁబడుఁటెట్లు ? కథాసందర్భము తెలుపుటయందు నాటకము ద్రావిడప్రాణాయామమువంటిది. ఒకవత్సరము క్రిందటఁ దాఁ గలసిన త్రిలోకైకసుందరి యగు శకుంతల న్మఱచి యాపె యెన్ని గుర్తులు చెప్పినను నమ్మక సభాస్థలి నాపెందూలనాడి పొమ్మనిన దుష్యంతుఁడాపె యేఁగిన వెంటనే యాపెకు దానొసంగిన యుంగరము మొకజాలరియొద్ద దొరికినంతమాత్రముచే నాపెం దాఁగూడినట్లు వ్రాసికిఁ దెచ్చికొనుటయు మఱియొండ్లకాపె కొడుకుంజూచి తన

కొడుకని విశ్వసించి విరహవ్రతధారిణియగు నాపె న్నకుంతలగాఁబోల్చి కలిసి యున్నట్లు పురాణకథకు విరుద్ధముగ లేనిపోని యసంభవములఁ గూర్చిన యది యొకనాటకమంట! నాటకాంతం కవిత్వమంట! ఏమీ చోద్యమేమీ నాటకంపుఁ బిచ్చి! వాల్మీకివ్యాసాదికవుల కీనాటకవిరచనోన్మాద మేల పుట్టలేదో! కవిసార్వభౌములగు భారవిమాఘులు, నన్నయభట్టు, తిక్కన, పోతన, పెద్దనాదులు, స్పెన్సరు, మిల్టన్ ప్రభృతులు నాటకవిరచన మసంభావ్యమని జుల్కనిపనియనియు మానివేసి యుందురు.

హేమ్లెట్ – శాకుంతలము:

గద్యముకన్నఁ బద్యము రచించుట కష్టము. పద్యముకన్న పాటయొనర్చుట కష్టము. నాటకవిరచన మధమ మైననేమి, యుత్తము మైననేమి? దాని లోపాలోపములతోఁ బనియేమి? కడచినదానికి వగ వేల? లోకైక కవులు నాఁ బరఁగిన షేక్స్పియర్కాళిదాసుల కృతులలో నిచారించినచో షేక్స్పియరుని హేమ్లెట్టును, గాళిదాసుని శాకుంతలమును నిరుపమాన ప్రఖ్యాతిం గాంచినందున వానిఁగూర్చి కొంత చర్చింపవలసియున్నది. హేమ్లెట్టు – "డెన్మార్కు దేశమంతటిలోను వానివంటి దుర్మార్గుఁడు లేఁడు. హోరేషో! యీసంగతి చెప్పుటకు సమాధినుండి యీ ప్రభువు దయ్యమే లేచిరా నక్కర లేదు" అని యనుటఁబట్టి యదివఱకే రాజు బలాత్కారముగా నతని తమ్ముని చేఁ జంపఁబడినట్లందఱికిఁ దెలిసియుంట స్పష్టము. మఱియు హేమ్లెట్టు శావలసి వెళ్ళివానివలెఁ గన్పట్టెదనని తనచెలికాండ్రతోఁ జెప్పియున్నాఁడు. తన తండ్రితో నోఫీలా తన నడుము హేమ్లెట్టు పట్టుకొని యెంతయో ప్రేమఁ జూపించి యెట్టకేలకుఁ దనయందలి మోహము విడల్చుకొన్నట్లు కాన్పించెనని చెప్పుటవలన హేమ్లెట్టు నకుఁ దనతల్లి యఁ బినతండ్రియు నొనర్చిన దౌర్జన్యమంబట్టి సంసార భోగములందు గాఢవిరక్తి కలిగె. ఉత్తముఁడగు తనతండ్రిం జంపి

తనతల్లిం బెండ్లాడి రాజ్య మాక్రమించుకొన్న తనపినతండ్రిం బొలయించి పగఁదీర్చుకొనుటయే తన బ్రతుకునకు సార్థకమని నిశ్చ యించి వెఱ్ఱినానివలె నటించుచు నదును వేచుకొని యుండెను. హేమ్లెట్టు డల్లికి మఱియొపె క్రొత్తపెన్మిటికిని హేమ్లెట్టు వెఱ్ఱి వేషంబునకుఁ దమ దుర్నయమే కారణమని నిశ్చయముగాఁ దెలి యును. హేమ్లెట్టా తెన్ను లైమనువలె మానుమసంఘము పై నసహ్య పడెను. లోకము నుద్ధరింపఁ గోరిన బుద్ధుఁడు భార్యను, రాజ్యభోగ ముం దృణప్రాయముగఁ బరిత్యజించినట్లు హేమ్లెట్టు తాఁబట్టువలచిన యోఫీలాను, మఱియుఁ దనజీవితేచ్ఛం గూడఁ బాపాత్ముఁడగు తన పినతండ్రి జంపి తనతండ్రి ఋణముతీర్చుట కెంచి విడనాడెను. హేమ్లెట్టు ధర్మాత్ముఁడు, మఱియు విచక్షణుఁడు. హేమ్లెట్టుయొక్క పినతండ్రి ప్రతిక్షణము తన తప్పునకై పశ్చాత్తాప మందుచుండియైన స్వభావముగ దుష్టాటచే నాత్మరక్షణకై హేమ్లెట్టుం బొలియింప నిశ్చయించెను. సుగుణ సౌందర్య బలములం బరిపూర్ణుఁ డగు తనతండ్రి న్విడిచి దుర్గుణభూయిష్ఠుఁడును గురూపియు నగు తన పినతండ్రిం దనతల్లి మరిగి తనతండ్రిం జంపుట హేమ్లెట్టునకు బ్రతుకునందు రోతఁ బుట్టించెను. తనతల్లితోఁ బోలినస్సునకుఁ గూడఁ గూడని సంబంధముంట శంకించియే కాఁబోలు హేమ్లెట్టు తన తల్లి గదిచెంత నర్ధరాత్రమున నొంటిగ డాఁగిన పోలినస్సు నెఱుఁగ నట్లు పొడిచి చంపెను. హేమ్లెట్టు లోకులందఱిచే మిక్కిలి ప్రేమింపఁ బడెఁగాన నతనికి బాహాటముగా హానిచేయుట కాతని పినతండ్రి వెఱచెను. పశ్చాత్తాపదశయందు దైవప్రార్థనము చేయుచున్న పరమ దుర్మార్గుఁడు చంపఁబడి సద్గతినొందుట కిష్టపడకుండుటచే ధర్మజ్ఞు డైన హేమ్లెట్టు దైవమునకు మ్రొక్కుచున్న పినతండ్రి రాత్రి యొంటిగఁ దనకు దొరికినప్పటికిఁ జంపకుండెను. మఱియు నోఫీలా తావలచి వలపించుకొనిన హేమ్లెట్టుం బొలియించుటకై యాతని పిన తండ్రి యింగ్లాండునకుఁ బంపుట విని నిరాశచెంది పిచ్చెత్తిపోయె.

అట్టి వెఱ్ఱికిఁ గారణ మాపెతండ్రి యాకస్మికముగా హేమ్లెట్టుచే జంపఁబడుటయని హేమ్లెట్టు పినతండ్రి భ్రమపడెను. బుద్ధుఁడు పట్ట ణవుపీథి న్వచ్చెడి మనుజశవముం జూచినపుడు తనసారథిం బ్రశ్నించి నట్లు హేమ్లెట్టు సమాధిచెంగట హొరాశోను బ్రశ్నించి ఈఅస్థిర మానుషజీవితముపై మిక్కిలి రోఁతపడెను. బుజేయు దుష్టశిక్షఁ గావించి లోకమున సదుపకారముసేయుటయే జన్మమునకు సార్థకత యని యోఫీలాకు వలపుజాబు బ్రాసిన తరువాత రూఢిగఁ దెలిసెను. హేమ్లెట్టు తల్లికన్నను మఱియుఁ దనప్రాణముకన్నను దుష్టశిక్షఁజేసి పితృఋణముం దీర్చుకొనుటయే ముఖ్యమని యెంచెను. వెఱ్ఱిత్తినట్లు తన యుద్దేశము నెఱవేర్చుటకు నటింపకున్నయెడ హేమ్లెట్టు ధీరోదాత్తుఁ డనవచ్చును. హేమ్లెటుతల్లికి హేమ్లెటునకు వెఱ్ఱిత్తినట్లు సందియ మున్నదేమోకాని హేమ్లెటు పినతండ్రికి మాత్ర మట్టినమ్మకము లేదు. హేమ్లెట్టు తన్నుఁ జంపి పగఁదీర్చుకొనుటకై వేసిన వేషమనియే రూఢిగ విశ్వసించెను. పైసంగతులవల్ల హేమ్లెట్టు బ్రత్యక్షముగాఁ దనతండ్రిం దనపినతండ్రి చంపుట చూడలేదు. లోకులు గుసగుస లాడుకొని యుండవచ్చు. ఆ కారణముంబట్టియుఁ దనయిర్వురు సవయస్కులు తనయనుమానము న్బలపర్చగాఁ దీవ్రసంకల్పవశ మునఁ దనకుఁ దోఁతెంచిన తనతండ్రి దయ్యము తనపినతండ్రి దౌర్జన్యముం దెలిపినట్లు భ్రమపడుటచేతను మఱియుఁ దనతల్లిఁ దన తండ్రి గతించిన రెండునెలలలోఁ దనపినతండ్రి పెండ్లాడిన కారణ ముంబట్టియుఁ దనతండ్రిచావు దృష్టాంతముగాఁ దెల్పు నొకనాటకము నడవఱుకు వినఁజాలక లేచిపోయిన తనపినతండ్రి వైఖరిం బోల్చియు హేమ్లెట్టు పినతండ్రిం దునుమాడి పితృఋణముం దీర్చి లోకులకుఁ దన ధర్మాచరణము దెలియఁబర్చ నిశ్చయించెను. హేమ్లెట్టింకమిం చిరునదియై రెండు వయస్సులగి యుండవచ్చును. హత్యాణమతముంబట్టి తనతల్లి తనపినతండ్రి న్మార్మనుమాడు టొకదోషము కాదు. తనతల్లి

గాని మఱ్ఱియటువంటి సన్నిహిత భాంధవ్యములకు పెద్దలెవరైనఁగాని తనపినతండ్రి తనతండ్రిం జంపి రాజ్య మాక్రమించుకొన్నట్లు తనతోఁ జెప్పియుండలేదు. ఇంతియెకాక తనపినతండ్రి తనతల్లిం బరిణయమైన వెంటనే రాజ్యమునకు నాపిమ్మట రాజుపీవని యెంతయో ప్రేమతో బహిరంగముగా రాజసభలో నిష్కపటముగ వక్కాణించెను. గాఁబట్టి హేమేటు లేనిపోని యసుమానముపడి పెద్దల నరయక పడుచుతనపు టపివేకముతోఁ దీవ్రోన్మాదమెత్తినట్లు నటించుచుఁ దావలచి వలపించుకొన్న కన్నియ నాపెతండ్రి న్మఱియుఁ దనతల్లిం దనపినతండ్రి మొదలగు నాత్మబంధువుల బొలియించి కోరి తనమీఁదికిఁ దాఁహేతువయ్యె. అట్లు తన ప్రియురాలికి, తల్లికి, తన వంశమునకుఁ జెఱుపుచేసి తాఁజెడిన కుఱ్ఱని దుస్సాహస మొకనాటక ముగాఁ బన్నుట లోకులకు సునీతిబోధక మెంతమాత్రముం గాదు. మఱియు నేబదియేండ్లకు మించిన వడసుఁగల్లి తనయన్నకు ద్రోహముఁ గావించి నవినెంబెండ్లాడి రాజ్యమాక్రమించుకొన్న తన దౌర్జన్యముం బ్రతిక్షణము జ్ఞప్తికిఁ దెచ్చుకొనుచుఁ బశ్చాత్తప్తుఁడగుచు భగవంతునిఁ దనసేరమున్నించుమని ప్రార్థించుచుటచే హేమ్లెట్టు పినతండ్రి హేమ్లెట్టును కోఫేలానుబెండ్లిఁ గావించి వానికిం బట్టముం గట్టి తానోరసిలి యుండక మీఁదుమిక్కిలి హేమ్లెట్టుం బొలియించుఁజూచుట ప్రాజ్ఞ స్వభావము కానేరదు. ఒకవేళ పూర్వగాథ ననుసరించి చేసినను మేక్బెత్తువరుని వంటి మహోన్నతవియింత యసందర్భముగా నొక పడుచువాని దుస్సాహసముచేఁ గుల నాశనమగునట్లు దుఃఖ పర్యవసాన నాటక మొనర్చుట సునీతిబోధనఫలకమగు కావ్యమునకే తలవంపు తెచ్చె. ఒక కోడెకాఁడొక యెలజవ్వని వ్వలచి యుండియుం బిట్టకొంచెము కూఁతఘనమను నట్లు మనోశ్వేర్యాభ్రమగు జ్ఞానవైరాగ్యము లగపడ్డట్లు నూత్నయౌవన స్వభావము కానేరదు. మనకార్యముల నెరవేర్చు దైవమొకటి కలదు. దానివళమున సర్వము జరుగుచున్నదని స్నేహితునకుఁ జెప్పిన

హేమ్లెట్టు తనతండ్రి మరణమునకు మఱియుఁ దనతల్లిం దనపినతండ్రి పెండ్లాడి రాజ్యమాక్రమించుకొనుట కా దైవమే కారణమని నమ్మి పగఁదీర్చుకొనుతలంపు మానవునికి చిత్రము. సకల కార్యములకు దైవమే కర్తయను దృఢవిశ్వాసముం గలవాఁ డేపనికైన నంతగాఁ దీవ్రప్రయత్న మొనరింపఁజాలఁడు. సుఖపర్యవసాన నాటకములలో సుఖమార్గములఁ బన్ని పాత్రమునకుఁ జిఱునగు మోములఁ బ్రతుకుఁ గల్పించునట్లు లేనిపోని యూహలతో దుఃఖావసాన నాటకముల భూమికల కెట్లులో బీభత్సనరణములం గప్పావిప్ప సమర్థులమని తెచ్చిపెట్టు బుద్ధివై పకిత్స మేమనవచ్చును! కానిచో రంగస్థలమునకుఁ దొలుత నొకముదుసలివాని, వానికూఁతుతోఁగూడ బలియిచ్చి యాపిదవ నొకదుష్టమిథునము, న్మజీయు రాచపీనుఁగు తోడులేక పోవదను నట్లొక యవివేకప్రపదుఁచు రాచకొఱుకు నింకొక వీరునితో జతపర్చి ఘోరముగఁ గూలించుట చూపఱ నేత్రముల కానందమా? లేక లోకోపకార నీతిబోధకమా? కవితాప్రతిభ కొకవన్నియయా? ఓఫీలాకు హేమ్లెట్టుం జంపించుటకై వాని పినతండ్రి యాంగ్ల దేశమునకుఁ బంపివేసినట్లు స్పష్టముగాఁ దెలియఁబర్చినచో నాపై యాత్మహత్యకుఁ దగినకారణము నాటకమున నగపడుఁగదా! ఏలోపము లెట్లున్నను లోకములోఁ బ్రాబ్జులందఱున్ హేమ్లెట్టు నాటకంబు లన్నిట నుత్తమమని తలంచినపుడు నేఁ గాదనఁ జెల్లునా? హేమ్లెట్టువంటి పండితునకు దయ్యమగపడి యపన్యాస మిచ్చుటయు మఱియు నా మాటచొప్పన నతఁడు తనతోఁగూడఁ దనకులము నంతయుం బొలియించుకొనుట - యిట్టి కథ పిల్లకాయలకైన నసంభవముగాఁ దోఁచదా? కథకుఁ గాల్నేతులు లేవు. ఈలోకములో జరుగని యసందర్భము లెవ్వి, తక్కిన యంశముల జోలి నీకేల, కవితాచాతుర్య మెట్లున్నదని షేక్స్పియరుని కవిత్వప్రతిభకు మార్తాండప్రభకును లోపమెవఁ డెంచఁగలఁడు? షేక్స్పియరుని నాటకములు కావని శంకింపఁబడిన యవి తప్పఁ దక్కిన యిరువదియైదింటిలో నీతిబోధకము 'కొరియొలా

నస్సు", మఱి "యే తెన్నుఁజెనును జీవన" మనుటకు సందియము లేదు. "నీ యిష్టానుసారము" (As you Like It) జగమున నాటకరాజ మన వచ్చును. లోకులకు నుత్తములవల్ల న్మఱియు నీచులనుండియు నొక్క-తీరుగనే నీతిని బోధింపవచ్చుఁగాని యుత్తముల సత్ప్రవర్తనముల నీతిఁగఱుపుట పండితాభిరుచి. నీచుల దుష్ప్రవర్తన మగపర్చి నీతిఁ దెల్పుట పామరంజనము.

కాళిదాసుని నాల్గునాటకములలో నతనివికావసుకొన్న మాలవి కాగ్నిమిత్రప్రహసనములు గాక తక్కిన రెండింటిలో ననేకపండితుల యభిప్రాయము శాకుంతలమ్ము శ్రేష్ఠమని, కాని విక్రమోర్వశీయమే మేలుగఁ గన్బట్టెడు. భర్తలుండగా నన్యపురుషులఁ గవయఁగోరుట భార్యల కెట్టితప్పో భర్తలకుఁగూడ భార్యలుండగా మఱియొకతెం గూడ నెంచుట యట్టిదోషము కాదొకో! పురుషుఁ డింకొకతె నాసించునట్లు స్త్రీ వేఱొకనిఁ గాంక్షింపఁదగదా? అలదానిం గవఁ గూడిన నా నేరము సైచుకొని భార్యాపాదములకు భర్తమొక్కి-నట్లు వానిఁగలసిన నాతప్పోర్చుకొమ్మని భర్తపాదములకు భార్యమొక్కు-ట సరసము కాదఁట. స్త్రీకిఁ బాతివ్రత్యమువలెఁ బురుషున కేకపత్నీ వ్రతము ముఖ్యము కానేరదో! ఒకరి కట్టిం కొకరికి ముక్క-తగునా? భారతీయ నాటకములలో దక్షిణానాయకత్వము సభాసదులకు దుర్నీతి బోధకము.

విక్రమోర్వశీయ శాకుంతల మాలవికాగ్నిమిత్రములలో నాయకులు వేశ్య నొకఁడు, వేశ్యకూఁతు నొకఁడు, వేశ్యావేషమున నున్న దాని నొకఁడు క్రమముగా వలచి, యగ్నిహోత్రసాక్షిగాఁ బరిణయమాడుకొన్న భార్యల న్వంచించిరి. శాకుంతలమున సఖులతోఁ బూలుగోయుచున్న శకుంతల తేనెటీఁగెకు జడసి చెలుల న్యాయము నకై పిలిచినపుడు చెట్టుచాటునం బొంచియున్న సార్వభౌముఁడగు దుష్యంతుఁడు "పురువంశపురాజు భూమిఁ యేలుచుండగా ముద్దరాండ్ర కెవఁ డవజ్ఞ సేయుచున్నాఁడురా" యని కత్తిజళిపించుచు నాపై దఱి

కుఱుకు టదెంత సరసము? కనికర మా ముద్దియ (పాప మా ముద్దియ్య) యదివఅ కచట రాజు నక్కియంట యెఱుంగకుండెనేని యతని యాక స్మికౌద్ధత్యమునకు జడి సి యెక్కపెట్టుసం (ప్రాణములు గోల్పోయి యుండును. (బాహ్మణులు కణ్వమునికూఁతుచే నాతిథ్యముండుమని రాజునకుఁ జెప్పినపుడు తనలో సరిదె యూహించుచెద ననుకొన్న రాజు పూలమొక్కలకు నీరోయుచున్న శకుంతలంజూచి యిదే కణ్వమని కూఁతురని చెట్టుచాటునఁబొంచి యూహ చక్కఁదనము జూచి యూటలూరుట తనవంటి యుత్తిపత్తియున కవ్వాహైన పని గాదు. "తపస్సు బాగుగ జరుగుచున్నదా?" యని రాజడిగినపుడు శకుంతల మునికన్నెయయ్యుఁ (బత్యుత్తర మిూఁబోక వేశ్యాకన్యవలె సిగ్గు నటించుట (బాహ్మణ్యకులాచారనిరుద్ధము. రాజుచేఁ దపోవన రక్షకై నియోగింపఁబడిన ధర్మాధికారినని రాజు నీచునివలె దబ్బరపలుకు టనుచితము. రాజు తా రాజభృత్యుఁడనని చెప్పకొన్నప్పు డతనింజూచి శకుంతల శృంగారలజ్జ నగపర్చుచుఁ; బండ్లిగిలించుట మఱింత యనుచితము. "శకుంతలా! నీ తండ్రి వచ్చెడు" నని సకియలు రాజసన్నిధి ననంగాఁ జన నాకేమని చిరాకుపడు టొక రసమా? ఇఁక నాకొక్క తీరుట కవకాశమున్నదని రాజు శకుంతల వేల్పుసానికూఁతురని తెలిసినపై ననుకొనుటచే నంతకుముందాపై మునికన్నె యని తెలిసియు మోహించుట జేన్యాయము? శకుంతలం జూపించి (ప్రియంవద రాజుతో 'మఱేమడగెద' రని పల్కినపు డాపై న్నకుంతల (ప్రేళ్ళతోఁగొట్టి సానిటక్కఁగపర్చెను. కేవలకన్యక కట్టి చమత్కారము తెలియుట స్వభావవిరుద్ధము. మన్మథ వ్యాపారమున కడ్డగు ఘోరతప స్సిపెచేఁ జేయఁబడఁదగినదా? యని మునికన్యక లతో రాజంత (ప్రౌఢముగాఁ బల్కునా? కన్యలకు మన్మథ వ్యాపార మన నర్థము తెలియుఁబట్టు? ఇప్పటికి స్తనకంపమని రాజు కన్యకలతో నిగూఢావయవవర్ణనము సేయఁదగునా? శకుంతలకుఁ బానుంగర

మిచ్చుటచే నాపె వృక్షసేచనఋణము ప్రాజెట్లు తీర్చఁగలడో ? విర
జాజివువ్వ జిల్లేడుపువ్వులఁ బడునట్లు వేల్పుసానికూఁతురు కశ్యపమని
యొద్ద నున్నదను పోల్కి భాగుగలేదు. జిల్లేడుచెట్టుకన్న బొమ్మచెము
డుడొంక కొంతయెప్పనేమో ! పూవు, చిప్పరు, తేనె, పండులతోఁ
బోల్చి యీ నడుమ వృక్షసంబంధములేని రతనముతోఁ బోల్చనేల ?
"నీ కోర్కె యిపు డనుకూలించె"నని విదూషకుఁ డనుటకన్న "నీరొచ్చి
నేతిలోఁబడినదన" భాగుండును. "నవ్వులాట కన్నమాట నిజముగ
నెంచకు" మని రాజు విదూషకున కనుట ధీరోదా త్తలక్షణము కాదు.
పాదలోఁ బొంచుండి శకుంతల తా ప్రవాసిన వలపుజాబుఁ జదువగానే
యుట్టిపడ్డట్లు వచ్చి "మన్మథుఁడు నిన్నుం దపింపఁజేయుచున్నాఁడు గాని
నన్నుం దగులఁ బెట్టుచున్నాఁ"డని సైఁబడఁబోవు టదెంత వైదికపు
నరసము ? శకుంతల కన్నెయయ్యు నంతఃపుర(స్త్రీల నెడసియుంటం
గుందు రా జని సానిపిల్ల యనుటచే మచ్చఁబడినదానివలెఁ బల్కినది.
కేవలకన్యక కట్టిపల్కు స్వభావమా ? ఒడ్డెమంగలివలె నీకు
వినరుదునా ? నీ కాళ్ళు పిసుకుదునా ? యని రాజు సరసమునకు
మొదలిడుట యెంత భాగున్నది ! మిట్టమధ్యాహ్నపు వేసవియెండ
మండుచుండగా నిషిద్ధవేళ న్సంయోగమున కేర్పర్చుట యనుచితము.
క్రియ యంతయు న్ముగిసినపిదప 'నా తండ్రి నిట్టి పనిచేసి యవమా
నింపఁదగదు. నాసఖు లనుమానించెదరనేమో. ఇఁక నన్నిడువు"మని
ప్రౌఢజార యనునట్లు కేవలకన్య యనుట యస్వాభావికము. కామకేళి
కృత్యముల నిట్లు బాహాటముగా రంగస్థలమునఁ బ్రదర్శింపించుట
మిక్కిలి తగనిపని. దృశ్యకావ్యమునం దిట్టి యనౌచిత్యము వర్ణింప
రాదు. బలాత్కారముగా నాపె నాపుట. 'యిండుము విడిచెదను;
నీ వాతెఱ తేనెఁ గ్రోలనీ' యని తలపడుటయు సభాసదులకు లజ్జా
జనకము కాదా ? ఇట్టి యసభ్యములు ప్రచురింపఁదగునా? 'శారవ!
యిట నా సేమ మరయ గౌతమి వచ్చుచున్నది. నీవు చెట్టుచాటున
దాఁగుండు' మని శకుంతల యనుట చూడఁగా రాజు శకుంతలను

శాస్త్రోక్తరీతిగా గాంధర్వ వివాహమాడినట్లు కనబడదు. సానిపిల్ల దొంగసరసము లాగున్నది. శకుంతల చెప్పినట్లు రాజు చెట్టుచాటున దాగుట యాదిపురాణములో డాగి 'యిటునేల యంటివిరా?' యన నాడక దినుచున్నానను నిట్టునిచందము సార్వభౌముని కేగతి పట్టెను? "సంతాపమార్చిన లతావలయమా? తిరిగి నినుం బరిభోగమునకుం బిల్చెద"నని యంత ప్రౌఢముగాం బల్కుశక్తి యదివరకే కన్నెతి కట్టిన సానిపాపసుదక్ష మునికన్నెయ కెట్లుండును? రాజు శకుంతల కెంత మాత్రముం దెలుపకయే తనరాజధాని కరుగుట కాముక స్నేహ స్వభావవిరుద్ధము. ఇష్టప్రవాసజనిత దుఃఖములు సుదుస్సహములని బ్రహ్మచారి యనుట యనుభవ విరుద్ధము. రాజు శకుంతలతో రహస్యసంభోగ మూచరించుట యొకవత్సరముదనుక కాశ్యపుం డెఱుంగకుండ శకుంతల నిండుచూలాలైన పిదప నా సంగతి తెలిసికొని యావంత యైనం దనతో జరిగిన వృత్తాంతముం దెలుపని దుష్యంతుని యొద్దకు నాకాశవాణి న్నమ్మి యాపె నంపెను. రేపో నేడో నీళ్ళాడుటకు సిద్ధముగానున్న కూఁతు నత్తవారింటి కెట్టికెక్కినుడైనం బంపునా? పురాణములోఁ జెప్పినట్లాపెం బుత్రసహితంబుగాఁ బంపుట కేమి యభ్యంతరమో! 'ఓ పున్నాల మొక్కలారా! మిమ్ముల నెంతయో ప్రేమతోఁ బెంచిన యీ శకుంతల యత్తవారింటి కేగు నాపెకు మీ సెలవొసంగుఁడీ' యనికాశ్యపునివంటి సంయమధని పిచ్చివాని వలె చెట్లతో మాట్లాడునా? 'మలయ తటోన్మీలిత చందనలతవలె నిన్నెడసి వేఱుచో నేనెట్లు బ్రతుకఁగల' నని శకుంతల యను సుప మానము క్లిష్టము. బండియో బ్రటయో చేయరాదా? నిండుచూలాలైన కూఁతుం గాలినడక నంపనేల! తనకంత ధైర్యమున్నచో రాజు నొద్దనుండి యరదమైనఁ దెప్పించరాదా? కాశ్యపుని యంత మోటఁదనము చేయఁదగునా? ఒకవత్సరములోపలఁ దానెంతయో వలచి కలసిన బ్రతిలోకైకసౌందర్యవతి బ్రాజు మఱుచుఁబట్లు?

రాజొనర్చిన సాధారణకృత్యమైన సర్వలోకవిదితమూఁగదా! రాజు శకుంతలం గవఁగూడుట యేరికిం దెలియకుండు కెట్లట్టికథ యెంత యసందర్భము! రాజొకసారి మాత్రమే శకుంతలం జతఁగూడె, ఇపుడు కనుటకు సిద్ధముగ నాపె వచ్చె. ఆపెకుం గొడుకు పుట్టెనేని తక్కిన భార్యల కనిష్టముగా వాని న్యువరాజుగా నేర్పర్చవలసియుండును. "ఒకసారి దీనితో భ్రాంతిఁ దీర్చుకొంటి నిఁక నీ యనుమానప్రుత్తట్ల మోయు నెందుకు? లోకులెవ్వరి కీసంగతి తెలియదు గాన నెద్దియు నెఱుంగున ట్లూఁకుంట మేలని రాజు తలంచుట యన్యాయముకదా! కవి యిట్టికథ ప్రచురించుట లోకులకు దుర్నీతి బోధించుటగదా! వలచినందుకుఁ బలుపుదెబ్బ లన్నట్లయ్యె శకుంతల పని! తాఁ జదువు కొన్న టక్కరిసానిపిల్లకదా రాజుతో నుత్తరప్రత్యుత్తరములు జరుపకుండునా? లేక మఱెవిధముగనైనఁ దన గర్భము ముదురక మునుపు రాజసమాచారము వెల్లడిసేయకుండునా? పోనీ రాజు తన కిచ్చిన యుంగరమైన బంధువులకుఁ జూపకుండునా? నిండుచూలాలి ప్రసంగస్థలమున నిగ్గుదీసి బీభత్సంబుగ నేడ్పించు ట్లీక నాటక చమత్కారమా! దుర్వాసుని శాపమున రాజునకు మఱపు కలుగనీ ...కాశ్యపాది మహామునీశ్వర వాక్యము విశ్వసింపకుంటకుఁ గత మేమి? రాజు మూర్ఖుఁడా? లేక కథకుఁ గాల్సేతులుండవా? పెద్దలమాటలు లక్ష్యపెట్టని రాజుం గథానాయకునిఁ జేయ రాదు. 'ఓహో తాపసి ముదుసలీ,' యనియు సార్వభౌముఁ డగు దుష్యంతునివంటి క్షత్రియోత్తముఁడు బ్రాహ్మణస్త్రీలు మోసకత్తెలనియు నధిక్షేపించుట యుచితము కాదు. "నీపోల్కి నీపె కొడుకున్నచో నీమె నేలుకొమ్ము, లేకున్న నీపెం దండ్రియొద్ద కంపవచ్చు"నని పురోహితుండు చెప్పఁగా రా జందు కంగీకరించె. ఓహో! ఇట్టిది నీచకులుల తలం పుత్తము లిట్టి తీర్పుచేయుదురా? ఇని భారతీయోత్తమార్య చరితమునకుఁ గాళిదాసుఁ డెంత తలవంపుఁ దెచ్చె? ఉదారమగు పూరువంశ క్షత్రియకులము కాశ్యపాది మహా

మునీశ్వర పావనచరిత్రము స్మృతిసంప్రదాయము చెప్పిచెప్పి తుదకు గొల్లలు మంగళ్ళు తీర్చు తగవువలె నిక్కవి తుస్సుమనిపించినాఁడేమి! నిండుచూలాలగు శకుంతల కనికరమెద్దియుఁ దోఁచ కనాథయై రాజ పురోహితుని యింటి కేడ్చుచు నరుగుట యెగిరెగిరి యెంగిలాకు మీఁదఁ గాలువైచిన యూచారవంతునివలె నభ్యంగమొనర్పుట కత్తరువుఁ బూసికొని పేఁడతట్ట నెత్తికెత్తుకొన్న క్లైంతయో సింగార మున నాటకము మొదలిడి తుదకిట్లు కరుణాబీభత్సములఁ జూపఱ డెందములం గలంపఁదగదు. నాటక మిచట ముగింపఁబడవలసినదే కాని దుఃఖపర్యవసానముగాఁ బూర్వనిబంధనములంబట్టి ముగింపఁబడరాదను హేతువున్నచేతనో రాజునకుఁ దక్కిన భార్యలవలన సంతానములేమిఁ దానొకసారి దొంగతనమునఁ గతికిన శకుంతల కొకవేళఁ దనపోల్కిం గొడుకొదవినచో వానికిఁ దనముదుసలితనమున రాజ్యమప్పగించఁ గోరియో - రాజు శకుంతలం దిరిగిచూడనెంచి తుదకొకో వనములో నై దేండ్లపిన్నఁట తన్నుఁబోలిన కొడుకుఁ గాంచిన శకుంతలం జూచి యూపెం గొడుకుతో నింటికిఁ దెచ్చుకొన్నట్లు బిఱుకాయపీచువలె కథ ముగింపఁబడియె. రాజు శకుంతలం జిత్రమున్నాసి చూచునేమో యని భయంపడుటయుఁ దోడనే తనకు సంతానములేదని దుఃఖపడు టయు బిచ్చికళలు కావా? శకుంతలం బెంచి యెంతయో ప్రేమించి యూపెం దుష్యంతునికడకంపిన కాశ్యపమని దుష్యంతుఁ డాపె న్ని రా కరించెనని శిష్యులవలన వినియు నాపెయోగక్షేమ మరయ కూరకుంట లోకవిరుద్ధము. తనదేవి కంతగా జడిసిన రాజెట్లు శకుంతల నాపె కొడుకుతో నగరిలో నుంచుకొనునో ఈ నాటక మెంతయు నసంబద్ధ ముగా నున్నది. నాటకరచన మందుఁ గాళిదాసుని కంతగా శక్తి చాలదు. కాళిదాసు నాటకములకన్న నతని కావ్యములు భాగున్నవి. వానిలో రఘువంశములో మూఁడువంతులనేఁ మిగులుశ్లాఘ్యము. కాళిదాసుఁడు జ్యోతిషమునందు వైద్యమునందు ఛందోలంకార

శాస్త్రములందు దన పాండిత్యముఁ జూపుటకొఱకుఁ గొంత గ్రంథ రచనఁ గావించినట్లు ప్రసిద్ధిఁజెందెను.

షేక్స్పియ రొనర్చిన "ల్యూక్రీసీచెఱ" (Rope of Lucrece) యను కావ్యమందలి కవితాశక్తిం గొనియాడ వేనోళ్ళు చాలవు. దేవు డంతట వ్యాపించినట్లు షేక్స్పియరునిజ్ఞాన మఖిలమానుషానుభవముం బొందవెను. షేక్స్పియరు కనిపెట్టని మనుష్యానుభవము లేదు. సకల మానుషసంఘము నోళ్ళధించి శోధించి తచ్చేష్టితముల న్లోకులకుఁ దేట తెల్లముగ వెల్లడించెను. కాళిదాసుని కవిత్వమందు బూర్వులు ప్రొక్కని క్రొత్తమార్గ మెద్దియు లేదు. కొంతవఱకు జయదేవభవభూత్యాదులు నవీన భారతీయకవులలో స్వతంత్రులుగాఁ గానించిరి. షేక్స్పియ రుఁడు స్పెన్సరుని కవిత్వము నెంతయో కొనియాడుటవల్ల షేక్స్పియ రుని కంకెఁగూడ నెక్కుడు కవు లుండియుందు రనుటకు సందియము లేదు. భారతీయ నాటకములలో మృచ్ఛకటికా, వేణీసంహారములు మిక్కిలి రమ్యములు.

రూపక ప్రయోజనము :

ప్రకృతివిధానములు ప్రౌఢములు, వివాహము లుత్సవ విగ్రహము లూరేగించు సంబరము, లేకాంతసేవ, లసిరమ్మ వాలకములు, పగటి వేసములు, భాగవతములు బొమ్మలాటలు మొదలగునవి జనుల కాస్తిక్యబుద్ధియు వేడ్క యుఁ గలిగించుటకై వైదికస్మార్తలౌకికకర్మము లం దనాదిగ నాటకరూపములుగ నున్నవి. నటులకు సభ్యులకుంగూడ సంకల్ప వశమున రసములు పుట్టించునది నాటకము. క్రమక్రమముగ నాగరకత ముదిరినకొలంది రూపకవిశేషములు తలచూపందొడంగె. సహజముం గనుఁగొనుటకన్నఁ గృత్రిమముం జూచుటకు మిగుల వేడ్క పడుట పామరజనస్వభావము. మఱియు నూర కగపడు కుక్కం గడు నరయఁడు గాని పదిరూకలకైనఁ గుక్కప్రతిమం గొని యింట నుంచుకొని యవివేకి యబ్బురపడుచుండును. దేవుఁ డూహాపోహలు

గల మనుష్యులవంటి యూహాతీతములవాఁడనియు, శకుంతల రవివర్మ పటమున లిఖింపబడిన యాకృతి పోల్కిఁదనియుఁ, గవి పన్నినట్లు మఱియు నాటకపు లగపర్చిన తీరున పురాణప్రసిద్ధులు చరించిరనియు నాత్మజ్ఞానవిహీనులు భ్రమపడి వృథా వ్యయప్రయాసములకుఁ బాలగుచున్నారు. స్వప్నమునఁ దన మనసెట్లు త్రాఁజూచు నఖిల జగద్రూప మగుచున్నదో యట్లు తన యజ్ఞానమే సమస్త ప్రపంచాకారమునఁ బరిణమించుచున్నదని తెలిసిన తత్త్వజ్ఞులకు నంసారము రుచించనట్లు వివేకులకు రంగస్థలమందలి వాలకము లింపుగానేరవు. రుచ్యములగు పదార్థముల జిహ్వ వాంఛించునట్లు సుధుర గీతముల వినుటకు శ్రోత్రములు ప్రసన్నరూపములఁ జూచుటకు నేత్రములు న్నవరసాస్వాదన మొనర్పుటకు హృదయముఁ గోరుట నైజము. తత్త్వదశోచితాభినయం బొప్పారఁ గవిగాయక నటోపనటులగు నాది మునులు వేదపురాణేతిహాసాది శ్రవ్యకావ్యములు వినిపింప భ్రాచీను లెల్లరు సన్మతస్థుల్లుచు నీతిం గ్రహించి సత్కాలక్షేపము నేయుచుందురు.

కం॥ "పట్టెడు కొవ్వును, మీఁదికి
బుట్టించిన చున్నఁగవయుఁ మిఱుమిఱు చూడ్కుల్,
నట్టాడు నడుము, తేనియ
లొట్టెడు మోవియును డెంద మూరింపంగన్"—అని

పోతన చెప్పిన పద్యము బుస్తకములోఁ జూచినంత మాత్రమున నర్థస్మరణముచే నట్టి యందముఁగల స్త్రీ మనమున మూర్తీభవించును. ఇఱుకు యీ పద్యము నాట్యధర్మముసఁ జదువునెడ శ్రోతల కట్టి చేఁతయ నిన్నాఁడు గట్టినట్టుండును. అశ్వశబ్దార్థ మెఱుంగ కశ్వమన్న నెట్లుండునో తెలియనివాని కశ్వము నగపర్చి యశ్వమనినట్టి దని చెప్పినప్పుడుగదా బోధపడును. అశ్వశబ్దార్థ మెఱింగినవాని కశ్వమూర్తి మనస్సునకుఁ దోఁచును. ఇఱుకు నట్టివాఁ డశ్వము

న్యథార్థముగఁ జూచునెడ వాని కశ్వమన నేమో మఱింత స్పష్టముగు గాని వాని కశ్వమని గాడిదం జూపినచో సమాధానపడఁబోఁడు. అశ్వ శబ్దార్థ మెఱుంగనివాని కశ్వమని గాడిద నగపర్చిన నప్పటి కదే యశ్వమని నమ్మకొనును. యథార్థముగ నేనాఁడోయున్న శకుంతల నిప్పటివారికిఁ జూప శక్యము కాదుగదా! చదువుకొన్న వారికి మాత్రము పైపద్యము చదువుటచేఁ గవి వర్ణించిన తీరున శకుంతల రూపు మనసున స్ఫురించుచుఁగాని పామరుల కట్లు తోఁచనేరదు. రంగస్థలమున నొకఁడుగాని యొకఁ తెగాని తా శకుంతలనని వాలకము వేయుట పామరుల నోహ్మసపుచ్చుట. మఱియుఁ బండితులకు నవ్వు పుట్టించుట. కాని రసోత్పాదక మెట్లగును? దుష్యంతమహారాజునే నని యొక వేద ముచ్చెకిలేటముం బెట్టికొని నటించుట హాస్యాస్పదము కాదా? కాఁబట్టి నాటకరూపమునఁ జదువరులకు మఱింత వెల్లడిగఁ బదార్థములం దెలుపఁ గవులు కావ్యము లొనర్చినప్పటి కా కావ్యార్థము మఱింత ప్రచురపర్చఁగోరి తేనెకు మఱింత తీపి కలిగింపనెంచి బెల్లము కలిపిన యవివేకులవలె రంగస్థలయిన సిగ్గఱి వాలకములు వేయఁ జనదు.

కం॥ అలవాటుకాని పయ్యెద,
వెలి ముచ్చెతొడవులు, నెఱవు వెట్టిన చన్నుల్
గల సిగ్గిడి, దేబె శకుం
తల యని డబ్బిచ్చి చూచు ప్రాబ యయాశే!

యొక నటుండుగాని లే కొక్క– నటిగాని చతుర్విధాభినయముల ప్రంగమున సభాసదుల నవరసంబుల ప్రచింపవచ్చును. దుష్యంతుఁడు, రథము నకుఁ బూన్పఁబడి పర్విడు గుఱ్ఱములఁదోలు సారథి, యడివిం బరుగెత్తుచు శరపతనభయమున మెడఁ ద్రిప్పి వెనుఁజూచులేడి, పూల మొక్కలకు సకియలతో నీరోయు శకుంతల మొదలగు భూమికలచే నాటకమునఁ గవివర్ణిత వస్తువులఁ ప్రత్యక్ష మొనర్పఁ గోరినచో నయ్య

వారిం జేయఁబోయినఁ గోతియై యపహాస్యకరమగు. పోనీ, యొక వేళఁ భామరరంజనమునకై వేషము వేసినపుడే వేషమున కెవ్వ రర్హులో తెలియఁదగినది. తొంబదేండ్ల ముదుసలి వేషము నైదేండ్ల బాలుఁడు వేసిన భాగుగనుంచునా ? కులాంగనావేషము కులట నైకొన్నఁ దగియుండునా? నిరుపేద చక్రవర్తిఁదివి నెట్లుగహర్ష్యఁగలఁడు ? మగవాఁ డాయాఁరి వేసమూని పైటసర్దుకొనఁజాలునా ? ఆడుది పురుష గాంభీర్య మెటుచూపఁగల్లు ? గొడ్రాలు కాన్పునోపు లెటు తెల్సు ?

పండితపామర రంజకములుగా నృశ్యకావ్యములు కల్పింప బడియె. అవి చదువుకొని పండితులు మఱియు వానిఁబట్టి వేసిన వేష ములకుం భాముఱులు ప్రసంజిల్లుచున్నారలు. అడ్డమైనవారలు వేష ములు వేసికొని రసాభాసము చేసెదరనియో యూహించి కాఁబోలు నాట్యలక్షణ మొనర్చిన భరతమునిగాని, సంగీతకావ్యముగ రామా యణ మొనర్చిన వాల్మీకిగాని నాటకంబు లొనర్చకుండిరి. కాళిదాస ప్రహసన మొకఁ బూతుపంచాంగము. మేక్స్పియరువలె హాస్యరస మంత మృదువుగా భారతీయ కవులెవ్వరైనం జెప్పంజాలకుండిరి.

తౌర్యత్రికము :

నాటకములందుఁ దౌర్యత్రిక మవశ్య కర్తవ్యము. చతుర్విధాభినయములలో లోకవ్యవహారముం దెల్పు శబ్దమాత్రముగాక కావ్య నాటకాదులుగూడ వాచికాభినయమగును. అందు కేవల వాక్యోచ్చారణము లోకధర్మి రాగయుక్త వాక్యోచ్చారణము నాట్య ధర్మి నాఁ బరఁగును. అట్లే తక్కిన యాంగికాంగహార్య సాత్త్వికాభి నయములనుఁగూడ రెండేసి ధర్మములు కలవు. సామవేదమున కుప వేదము గాంధర్వవేదము. దానికే రెండవపేరు నాట్యవేద మని. అభి నయప్రధానమగు నాట్యవేదమున వాచికాభినయమగు నాటకము నందు గీతవాద్యనృత్యము లుపయోగింపఁబడును. గీతవాద్యనృత్య ములు సహజములని కృత్రిమములని రెండువిధములు. అందు దైవ

సృష్టములు సహజములు. మనుష్య కల్పితములు కృత్రిమములు. మయూర, చాతక, చ్చాగ, క్రౌంచ, కోకిల, దద్దుర, గజధ్వనులు సహజములు. వాని ననుసరించి యేర్పర్చిన స రి గ మ ప ధ ని సంజ్ఞక స ప్తస్వరములు కృత్రిమములు. మేఘగర్జనము, పక్షిరుతము, మృగా రావము, నదీప్రవాహధ్వని, వాయునిర్ఘోషము మొదలగునవి సహజ గీత విశేషములు. అందు స్వభావముగా నుదాత్తానుదా త్త స్వరిత స్వరభేదమును నవరసము లుండును. ప్రా ణు లుల్లాసముగ నున్నపుడుగాని లేక తమయూహం బరస్పరముం దెల్పఁగోరి నపుడుగాని లేక బాధపడు నే జంతువైనఁ గాని ధ్వనిసేయుట సహజము. మనుష్యులు కాలక్రమమునఁ దమ బుద్ధివిశేష ముచేఁ దమ ముఖధ్వనివిశేషముల నచ్చులుగ మఱియు హల్లులుగ నేర్పర్చి వానికి స్వరభేదము నిర్ణయించిని. అట్లు నియతస్వరవిశేష లతో వర్ణ ముచ్చరించుట కృత్రిమగీతము. వేదపురాణేతిహాస కావ్యాది గద్యపద్య ప్రబంధము లన్నియు మనుష్యులు పరస్పరముం దమ యూహాల వర్ణ స్వరరూపములుగాఁ బ్రచురించు కృత్రిమ గీతములే. కంఠధ్వనిగాక ప్రాణుల తక్కు నవయవములచేతను మఱియు నచేతనముల కదలికచేత నొదవు శబ్దవిశేషము సహజవాద్యము. కృత్రిమగీతానుకరణముగ మనుష్యులు తతానద్ధఘనసుషిరభేదంబుగ నేర్పర్చిన శబ్దవిశేషము కృత్రిమవాద్యము. కంటి కగపడు సమ స్త చేతనాచేతనాకార చలనవిశేషము సహజ నర్తనము. కృత్రిమగీత కృత్రిమవాద్యానుకరణముగ మనుష్యులు చేయు కరచరణాద్యవయవ చలనవిశేషము కృత్రిమనర్తనము. వినికివల్ల గీతవాద్యములును, జూపువలన నర్తనముం దెలియఁబడుఁ గాన గీతవాద్యములు శ్రవ్య ములు, నర్తనము చాక్షుషము. వీనులుం జూపులున్న సార్థకముగ వివేకులు సహజకృత్రిమరూపమగు తౌర్యత్రికమునుండి నవరసా స్వాదన మొనర్చెదరు.

సంగీత సాహిత్యములు :

సంగీతరస మెఱుంగని వాఁడు దుర్మార్గుడు. వాని నిశ్వసింపఁ జనదని షేక్స్పియ రన్నమాట — సంగీత సాహిత్యరస మెఱుంగని వాఁడు తోఁకయుం గొమ్ములులేని పశు వను భారతీయ వాక్యము కన్న గణనీయము. మఱియు నీ సంగీత కుశారములలో నానవేసిన గొడ్డళ్ళు, నానవేయని గొడ్డళ్ళని రెండు తెఱుంగులు. సహజకృత్రిమ సంగీతములు వ్యయప్రయాసములతో వినుచుం గనుచు వెఱ్ఱియానంద మానందించుచుండియు నాడెము కట్టలేక నందిం బందియనియుం బంది నందియనియుం దెలిసినట్లు నటించి యభిప్రాయ మిచ్చు రసికమ్మన్యులు మొదటిమచ్చు. సంగీతమం దభిరుచియే లేనివారు రెండవరకము. లోకమందలి ముదిరిన మనుజులలోఁ బలువు రీరెండు విధములలోఁ జేరినవారే. కాని-చో వారలు సంగీతము కతమున శిశువులవలె నాఁకలి మఱువరా? పశువుల తెన్నఁ బ్రాణమిడరా? పాములరీతిఁ బరవశులుకారా? సహజసంగీతమువలెఁ గృత్రిమసంగీతము ప్రాణుల వశపర్చుకొనఁ జాలదు. కోయిలకూఁత శృంగారము, సింహగర్జితము వీరరౌద్ర భయానకంబులు. గుంపుగూడిన నానాజాతుల యార్పులు హాస్యాద్భుతంబులు; గుడ్లగూబ యఱుపు బీభత్సంబునుఁ; జిఱుతొలప్పై జలజలఁబాఱు సెలయేటి ప్రవాహ శాంతంబు నిట్లు జగమున స్వభావ ముగఁ జేతనాచేతనములు నవరసములం దమ ధ్వనులం దెలియఁ బర్చును. గాలికిఁ గదలు వివిధస్థావరంబులు భూమిపై వాయువశమునఁ బలుపూపులుగఁ దోఁచు. మబ్బులు న్మఱియు వానిలోని మెఱపులు సూర్యచంద్ర నక్షత్రకాంతులం గలుగు వివిధచ్ఛాయ లాకసంబునను సహజంబుగ నాంగికాహార్య సాత్త్వికాభినయంబు లగపర్చెడు. ఇట్లరసినకొలంది సహజసంగీత రసానుభవ మగుచుండును. కేవల వివేకులకుఁ గృత్రిమ సంగీతమున్న సహజసంగీతమే మిక్కిలి రూఢాంగ ధ్వాయకము. ఛందస్తాలాంగ ధాతురాగ రసభావాది నియమముచే

నిర్యుక్తమనియుం, దదనియమమున ననిర్యుక్తమనియుం ప్రబంధము
ద్వివిధము. గద్యపద్యాత్మకమగు గ్రంథములన్నియుం గృతిమ సంగీత
ప్రబంధములే. వాల్మీకి శ్రీమద్రామాయణముం గుశీలవులచే గీత
వాద్య నృత్యసహితముగ శ్రీరామునకు విన్పించెనని యుత్తర రామా
యణము వలనఁ దెలియవచ్చెడు. ఇప్పటి కొన్ని సంగీతకుశారములు
గీతగోవింద మధ్యాత్మరామాయణము మృత్యుంజయవిలాసము మొద
లగు సంగీతప్రబంధములందు బాలబోధ కేర్పర్చిన రాగతాళములఁ
గాంచినంతమాత్రముచేతనే యవియే సంగీతప్రబంధములనియు,
వాల్మీకి రామాయణ, శాకుంతలనాటక, మనుచరిత్రాదులు సంగీత
ప్రబంధములు కావనియు, రాగతాళనియమితములగు గీతగోవిందాదు
లకుఁ గావ్యగౌరవము లేదనియు, మఱి యట్టి యక్షగానములు పఠనా
ర్హములు కావనియు న్వానిం గళాపాఠశాలలం జొరఁబడనీకున్నవి.
నవరసము లననేమో, వృత్తిరీతు లననేమో, నాట్య మననేమో,
నాటకము లననేమో, తత్ప్రయోగ మననేమో లక్షణసూత్రములం
దెలిపిన భరతముని పన్నిన శాస్త్ర మెఱిఁగియెఱుఁగని సంగీతగొడ్డళ్ళు
కళాపాఠశాలలం బఠనగ్రంథముల నియమించు నధికార్లుగ గ్రహచార
వశమున నుంటచేతను, నేత్రహస్తవిన్యాసమూలమున నుత్తరప్రత్యు
త్తరములం బత్రికల న్మూఁగపరీక్ష జరుగుటచేతనుఁ బ్రయోగప్రధానము
లగు శ్రవ్యదృశ్యకావ్యముల రసమంతగా బయల్వడకుండెను. సుశారీర
సౌష్ఠవములుగల సుశిక్షిత నటీనటులచేఁ దౌర్యత్రికసహితముగఁ
బ్రదర్శింపఁబడు కావ్యనాటకాది ప్రబంధములు సభ్యుల హృదయ
రంజనముం బాత్రప్రావీణ్యము న్సూచనలు సలుపునట్లు కేవలగ్రంథా
వలోకన మెనర్పఁజాలదు. కాశీపురీవర్ణన గ్రంథమును జూచుటకుం,
గాశీపట్టణముం బ్రత్యక్షముగఁ జూచుట కెంత భేదముండునో
యనుభవశాలులకే యెఱుక. యథార్థవస్తువుం బ్రత్యక్షముగఁ బరికించి
నపుడు హృదయమునకుఁ గల్గు రసము తద్వర్ణన గ్రంథముం జూచి
నపుడుగాని లేక తద్వృత్తాంతము న్వినపుడుగాని యటుగాక

తచ్చి(తపటముం గన్నప్పుడుగాని కలుగునా! సమస్త వృత్తజాత్యుపజాతులను రాగతాళముల సహితముగాఁ బాడిరస ముప్పతిల శ్రోతల నానందపర్వవలయునను భరతమునిపద్ధతిం బాఠశాలల నిద్యార్థులకు మప్పినయెడ జనుల నందఱ నభీష్టరసపరవశులంజేసి యభీష్ట కార్యంబుల నెట్లు వేర్చవచ్చుఁగదా! వాచికాంగికాభినయవిశేషంబుల నవరసంబుల న్స్వరభేదంబుగ నుపన్యసింపఁజాలి యొక్క- విద్వాంసుఁడే వేలకొలంది జనుల న్నాస్వాధీనపర్చుకొని యభీష్టార్థంబు లందుచుండ, యట్టి యీపవన్యాసికు లనేకులు బయలుదేఱినచో వారి సంగీత సాహిత్య రసపరవశత్వంబునఁ జొక్కిన ప్రజ వారి యిష్టానుసారముగ నెట్లు నడువకుండును! హస్తవిన్యాసమునఁ గలిగిన యక్షరములు గనుటచేఁ గలుగు రసముకన్న సుశారీరమునఁ బొడము నక్షరములు వినుటచే నొదవురసము చేతితో విసిరిన గుండుకన్న దుపాకిచేఁ బేల్చఁబడు గుండువలెఁ గోటింతలు పనిచేయదా! రమ్మను లెండమ్మరముల మాట పత్రిక న్యాయఁబడగా నద్దానిం జదివికొన్నవాని కా మాట యొక్క- యభిప్రాయమంతగా స్ఫురించదు. కాని ప్రత్యక్షముగా నది పల్కుచున్న యాతని హావభావములు కనిపెట్టినపుడు బాని తాత్పర్యము సాకల్యముగా బోధపడకమానదు. మఱియు సుచ్చారణ స్వర విశేషములంబట్టి మాటకర్థము మాఱుచుండును. గనుకనే యచస్వరమునఁ బ్రత్యేవాయము కలుగునని పాణిని ముని వల్కెను. వేయేల? "కాకఁ బోఁగొట్టిన తీఁగెజొంపమా! తిరిగి కూటమికై పిల్చెద"నని శకుంతల యన్నమాటం బుస్తకమునఁ జదివికొన్నప్పుడు న్మఱియు శకుంతలనుండి ప్రత్యక్షముగ విన్నప్పుడుం గలుగు రసములు తారతమ్యము వేఱే తెల్పనక్కఱలేదు.

శంకరాభరణ రాగము — ఆదితాళము పామా పాము గపమపమ (గామగరి సా) (సైతాలము)—మరియూ—దగా ॥ ఇట్లు ప్రాసినప్పుడు వైణికుఁడు వీణపై స్వరమును మాత్రము కాలానుసారముగ వాయిం

చును గాని వీణపై 'మరియాదగా' యను సాహిత్యము నిర్వింపఁ జాలఁడు. స్వరయుక్తముగా నా యక్షరములు విన్పించుట శారీరిక సాధ్యమే. త్యాగరా జా యక్షరములం బాడిన స్వరగమకభేదము సంపూర్ణముగ వ్రాయుటకుఁగాని, వాయించుటకుఁ గాని యసాధ్యము. మఱియు నొకని శారీరమందలి యెద్దిక వేఱొకని శారీరమునకు నైజముగఁ గుదురదు గానఁ ద్యాగరా జాముక్క– యన్నట్టి తీరు లనఁజాల కున్నప్పటికి నతఁడు పాడిన యా పాట కొంతవఱ కతని శిష్యులు శారీరమునఁ బట్టఁగలరు. కవుల కవితాశక్తి కొంతయైన గ్రంథరూప మున వెలువడి శాశ్వతంబుగ జగమున వారిపేరు నిల్పుఁగాని రాల్గరఁగించు గాయకోత్తముల శారీర మాధుర్యమును జతుర్విధ వాద్య విశారదుల వాదనచాతుర్యమును నటీనటుల నాట్యసౌందర్యమును వారలతోనే చెల్లిపోవును. ధ్వన్యగ్రాహి యంత్రమున గీతవాద్యములు, రూపగ్రాహి యంత్రమున నృత్యమును జూచాయగాఁ గొంతవఱ కిప్పుడు నిల్పఁబడుచున్నది గాని తౌర్యత్రిక మొక్క–సారి యాకర్షింపఁ జాలు యంత్రముకూడఁ బుణ్యవశమున నబ్బెనేని నృత్యగీతవాద్యముల నొక్క–మొగి న్సభను రంజింపఁగల పండితుల విద్య యొక్కి–ంతయైన శాశ్వతముగ జగంబున నిల్పుకొనవచ్చును. నాటకములోని గద్యపద్యములు రంగస్థలమున నటీనటు లెట్లుచదువవలయును? రాగతాళయుక్తముగాఁ జదువవలయునా? లేక కళాశాలలం బాఠముచెప్పు కేవల పండితులవలెఁ జదువవలయునా? ఈచదువుంగూర్చి వచనములు లోకధర్మముగఁగాని నాట్యధర్మముగఁగాని యుచ్చరింపవలయును. రసానుకూలమగు రాగలయలతోఁ బద్యములు చదువవలయును. ఉచితాభినయముగ స్వరరాగతాళములతోఁ గీతములు పాడవలయును. లోకములో సాధారణముగా నంపఱుం బరస్పరబోధకై యాడుకొను మాటలుం, జేసికొను సంజ్ఞలుం జతుర్విధాభినయములలోనే జేరుం గనుక భరతమును ప్రతిపాదించిన తీరున సమస్తజగము స్సంగీతమయమే కాన సభాసదు లెవ్విధముగా సంతోషించెదరో యా తీరున నాటక

మభినయించునది. నాటకము వాగ్గేయకారైక విరచితము కాఁబట్టినది కనుక యథావిధిగా మార్గివలెఁ బ్రదర్శింపరాదు. సుఖేమన సర్వజన రంజన మగునట్లు యథేష్టముగాఁ బాడియాడుచు నెల్లరికి బోధపడు తీరున గద్యపద్యగీతము లుచ్చరించుచు ప్రసాసానుకూలముగ నటీనటు లభినయించునది. రాగరూపకాలప్తులం బ్రొద్దుపుచ్చుం దగదు. నాటక మవలఁబెట్టి రాగాలాపచాతుర్యముం దాళపాండిత్యము న్నృత్యవైశ ద్యము న్నాటక మాడువారు చూపరాదు. గాజుకుప్పెలోని దీప కాంతివలెఁ, బొగిచిన కూర తీరున సాహిత్యమునకు సంగీతము తోడైనచో మఱింత రుచిహెచ్చును గనుక గద్యపద్యగీతము లొక ప్పుడు మాటాడు, నట్లొంకొకప్పు రాగతాళాభినయ సహితంబుగా జన రంజనమగునట్లు యథోచిత సంగీతప్రయోగమున నుచ్చరింపవలయును. స్వరయుక్తంబుగఁ బద్యములు చదువవలయుఁగాని పద్యముల నడుమ నడుమఁ దెగబాఁకెడు దీర్ఘములు తీయఁజున్నచో శ్రోతలకుఁ బద్య సమన్వయము కాక తల ప్రులిసినట్లుండును. కమ్మెచ్చునఁ దీసినట్ల రాగాభినయ సహితంబుగాఁ బద్యము ముగింపవలయు. తూఁచినట్లు పరిమితాభినయగీతవాద్యసహితంబుగా గీతము పాడవలయును.సలక్షణ సంగీత సాహిత్యములకు గుర్తు సకల పండితసామరజస హృదయ రంజనమగుటయే. నటీనటులు సౌష్ఠవసంపన్నులు, సుశాకీరయుక్తులు, సుశిక్షితులుఁ, గులీనులుగ నుండవలయునని భరతముని నియమించెను. నాటకమునఁ జెప్పినం దప్ప యథేష్టముగా స్త్రీ పురుషవేషము, పురుషుఁడు స్త్రీవేషము ప్రసంగస్థలమునం గైకొనుట రసాభాసము. గాంధర్వవేద మనుటచే గీతవాద్యనృత్తకర్మములు నెరవేర్చుట కర్హులు బ్రాహ్మణులు కానుననే "బ్రాహ్మణోవీణా గాథినో గాయతో బ్రాహ్మణోనోక్తగాయే" త్తని శ్రుతినొడఁబడెను. మార్గపట మామును బద్మాసనస్థుఁడై నాయించునది యని భరతమును పల్కెను. "వీణా వాదన తత్త్వజ్ఞః శ్రుతిజాతి విశారదః, తాళజ్ఞశ్చా ప్రయోగేన మోక్షమార్గం నిగచ్ఛతి"—యని యాజ్ఞవల్క్యస్మృతియందుఁ

ప్రతిపాదింపఁబడెను. కనుక నెన్ని విధములఁ జూచిన న్నాట్యవేదాభ్యాసమునకు బ్రాహ్మణేతరు లనర్హులని చెప్పకతీరదు. వాగ్గేయకారునకుఁ జెప్పిన లక్షణములలో వేదాంగములైన ఛందశ్శబ్దానుశాసనజ్ఞానము లుండుటచే వేదాధ్యయనాధికారము ద్విజాతికార్హమే గాన గానకవితావిద్యాప్రయోక్తలు ద్విజులు గాని యితరులు కానేరరు. బ్రహ్మానందమునన్న నెక్కువగ నారదాదిమహామునులు గడించిన సంగీతవిద్య నలరుట కొక్క బ్రాహ్మణులే వేదపఠనపాఠనములకు వలెఁ గుత్తకొన్నారా యేమనఁగా — ఋగ్యజుస్సామాథర్వణముల యుచ్చారణమందు, మఱియు శ్రౌతకర్మములందు నుపయోగించునది వైదికసంగీత మయ్యది శ్రోత్రియాధీన మద్దానికే మార్గి యని భరత మునికృతసంకేతము. వైదికేతరజనంబుల వ్యవహరింపఁబడునది లౌకిక సంగీత మద్దానికే దేశ్య మని భరతమునికృతసంకేతము. మొదటిది యథావిధిగ నడపకున్న నదృష్టఫలము రాకపోవుటయే గాక పైపెచ్చు ప్రత్యవాయముగూడ సంభవించును. రెండవది దేశమున కెట్లింపో యట్లు యథేష్టఫలముగాఁ బ్రయోగించినప్పటికిఁ జతుర్వర్గైక సాధన మగునని భరతమని వలెఁను.

గీతాభినయములు ;

మేక్స్ప్లయర్కాళిదాసాదికృతులు కళాపాఠశాలల సంగీత నిబంధనానుసారముగఁ బఠింపించుట శ్రేయము. మేక్స్ప్లయరులోని "Come hither" అను పాటతో గ్రంథమున నొనర్చిన తెనుఁగుదరువ బిలహరిరాగ రూపకతాళములఁ బాడువిధము రెండవకాలాక్షరములు రెండతీత్రగహముగా గీతము మొదలిడి యీ దిగువ వివరించిన తెన్నునఁ బాడునది :

* ఉద్గ్రాహము *

స స రి రి గ గ పా - గ ప (ధా ధ ప పా) పైకాలము

॥ ఇవలకు రానీ - రానీ ॥

ధ్రువము

గగపధ సాసనసనసా - సరిగరీ సనినిధ ధదా

ఎవఁడు దురాశ దొఱఁగు మఱి-యెండ నుండ వలచునో

మేలాపకము

గగపధరిసరిగరి సన్నిధధ - సనసని దపదా పపగరి

తవిలిని తిండికై - వెదకుచుఁ - దనియు దొరుకు చానితోడ

ఆభోగము

సస రిరి గగ పా - పద సని దప ॥నిస॥

నివలకు రానీ - రానీ ॥మ్మివ॥

సనిదసరిగధధపమగరి - గపమగారిగరిసా

యిచట శీతుగాడ్పుతప్ప - నెదిరివాఁడు గనఁడు.

పైసుంచిన గుర్తులలో - పైకాలముఁ దెల్పును. ఆరోహణము అవరోహణముందెల్పును.

శాకుంతలములోని గీతము - "ఈమచ్చుంబితాని" - అందుకు దెలుఁగుపాట వసంతరాగ, చతురశ్రజాతి త్రిపుటతాళములఁ బాడు క్రమము: పైకాలపు తెండక్షరము లతీతగ్రహముఁ జేయుచు

* ఉద్గ్రాహము *

సనసగామగమధామధానికీ - నిధమగనిదమగరినరిసని

కొదమతుమ్మెద లొకింత గ్రోలు నూ - గుజడలు తుమ్మెదల గలుగు దిరిసెపువ్వులు

ధ్రువము

సగగమగరిసానిధనీసామగ - ధామానిధామాగరినీసా

విదలు కలికరం బలరారం దమ - వీనుల కైసేయుచునుండ్రు

ఉద్గ్రాహ ధ్రువ మేలాపకాభోగములు గీతావయవములు. సంగీత బంధములన్నియు యథేష్టగీతనృత్యవాద్యసహితముగా ముగించవలయును. విక్రమోర్వశీయములో నాందీశ్లోకమున కొనర్చిన తెలుఁగుపద్దెము **వఫి**

నయించు విధము* తాళధరుఁ డొకమాఱు 'తత్తాధీ' యని శబ్దముచేయు సమకాలము నందే నటి మండలస్థానకమునఁ గరముల రెండింటిం జతురస్రములుగాఁజేసి 'పలికెద రెవ్వనిఁ బ్రాఁజదువుల కొనల' నని తన తోడిపాటక త్తెలు పాడుచుండగా నా స్వరప్రమాణముగా మొదట 'పలికెద' రను పదము మొక్క- యర్థము సుద్వేష్టితకరణపూర్వకముగా ముఖమునం ఊర్ధ్వముఖముగాఁ గొంచెము చాపఁబడిన హంసాస్యాఖ్య మగు నుత్తానదక్షిణ హస్తముచే నభినయింపఁదగును. అప్పుడే యెడమ చేయికూడ కటీనాభిచరముగాఁ జేయవలయు 'ఎవ్వని' యనుపదార్థము

మూలము :

వేదాంతేషు యమాహు రేకపురుషం వ్యాప్య స్థితం రోదసీ
యస్మిన్నీశ్వర ఇత్యనన్య విషయ శ్శబ్దో యథార్థాక్షరః
అంతర్యశ్చ ముముక్షుభి ర్నియమిత ప్రాణాధిభి ర్మృగ్యతే
స స్థాణుః స్థిరభక్తియోగసులభో నిఃశ్రేయసాయాస్తు వః॥

— విక్రమోర్వశీయము

అనువాదము :

తరువోజ ॥ పలికెద రెవ్వనిఁ బ్రాఁజదువుల కొ-
నల మిన్ను మన్ను నిండ నగు నొక్క-నిగఁ
గలుగ కొండునకు నిక్క-ముగ నెవ్వాని
యెడఁ జెల్లుచుండెడు నేలిక బిరుదు
నెడద నుసుఱు బిగియించి ముత్తికయి
కడఁగు వారల వెదుకంబడు నెవఁడు
కలిగించు ? బ త్తిజోగమునకు సుళువు
గాఁ జిక్కు-నట్టి ముక్కం-టి మే ల్మీకు

న్నావర్తితకరణ పూర్వకముగాఁ బార్శ్వగతమై యూర్ధ్వముఖ సూచీ
ముఖాఖ్యమైన యెడమచేతిచివరతో నభినయించవలయు. అపుడు
కుడిచేయు కటియందుఁగాని నాభియందుఁగాని యుండవలయును.
'ప్రాఁజదువుల' నను పదార్థ ముద్వేష్టితకరణపూర్వకముగా సవిలాస
ముగా నధోముఖమైన పరాఙ్ముఖాఖ్య నికుంచితకరములతో నభి
నయించునది. అభినయమంతటం దృష్టిహస్తానుగతముగఁ జేయవల
యును. 'కొనల' నను పదార్థము నూర్ధ్వ ముఖముగాఁ బార్శ్వగత
మగు సూచీముఖాఖ్య వామకరాగ్రతలమున నభినయించునది. 'మిన్ను
మన్ను నిండ' యనుపదార్థ ముద్వేష్టిత పూర్వకముగా నూర్ధ్వముఖ
ముగా నూర్ధ్వగతోత్తాన పతాకాఖ్య దక్షిణహస్తముతో నాకసముఖ
జూపి యధోముఖమై యధోగతమైన యీ హస్తముచేతనే భూమిం
గన్పర్చవలయును. 'అగు' నను పదార్థము న్యావర్తితకరణ పూర్వక
ముగాఁ బార్శ్వగతమై యధోముఖమైన శిఖరాఖ్య వామకరమునఁ
దనకు సమ్ముఖతలముగా నభినయించవలయును. 'ఒక్క-నిగ' నను
పదార్థముం దానేకభ్రమరికంజేసి క్రమముగా నావేష్టితోద్వేష్టిత
పూర్వకములుగా నగ్రగతమైన యూర్ధ్వముఖమైన సూచీముఖాఖ్య
దక్షిణకరాగ్రతలముచేత మఱియుఁ బార్శ్వగతమై పరాఙ్ముఖోత్తాన
పతాకాఖ్య దక్షిణహస్తముచేత నభినయించునది. 'కలుగకొండునకు'
ననుపదార్థ ముద్వేష్టితకరణ పూర్వకముగ ముకుటక ఖటకాము
ఖాఖ్య వామకరముతోమఱియు నాహస్తముచేతనే మఱల నుద్వేష్టిత
పూర్వకముగాఁ బార్శ్వగతోత్తాన సూచీముఖముతోడన మఱియు
నుద్వేష్టితపూర్వకముగాఁ గొంచెము పార్శ్వగతమైన పరాఙ్ము
ఖోత్తాన చతురదక్షిణహస్తముచే నభినయించునది. 'నిక్క-ముగఁ
జెల్లు'నను పదార్థ ముద్వేష్టితపూర్వకముగాఁ గొంచెము ముందునకు
వెళ్ళి యధోముఖోత్తానితసందశనాఖ్య దక్షిణహస్తముచేతను మఱియు
నావేష్టితపూర్వకముగా నూర్ధ్వముఖ పార్శ్వగత సందంశనాఖ్యదక్షిణ
కరముచే నభినయించునది. 'ఎవ్వానియెడ' ననుపదార్థము ఎవ్వనియను

పదార్థమునకువలె నభినయించునది. "ఏలిక"యను పదార్థముద్వేష్టిత కరణ పూర్వకముగాఁ బార్శ్వగతోర్ధ్వముఖోత్తాన చతుర దక్షిణకర ముచే నాస్యప్రదేశమున నభినయించునది. 'బిరుదు' అనుపదార్థము వ్యావర్తితపూర్వకముగాఁ గర్ణరంధ్రాభిముఖ సూచీముఖాఖ్య వామ కరముచే నభినయించవలయును. 'ఎడఁద' యనుపదార్థము వ్యావర్తిత పూర్వకముగా హృదయనిహితమైనట్టియు సమ్ముఖమైనట్టియు సందంశ నామక దక్షిణకరముచే నభినయించునది. 'ఎవఁడు' అను దానికెవ్వని యను దానివలె నభినయించునది. 'ఉనుఱు' అనుదాని వ్యావర్తిత పూర్వకముగా రెండుమూఁడుసార్లు పతితోత్పతిత సమ్ముఖాగత పార్శ్వముఖస్వనమ్ముఖతల సందంశాఖ్య దక్షిణకరముచే నాసాదేశ మున నభినయించునది. 'బిగియించి' యనుదానికి వ్యావర్తితపూర్వక ముగా హృదయదేశస్థిత సమ్ముఖాగత శిఖరాఖ్యవామకరమున నభి నయించునది. 'ముత్తికె కడఁగు వారల' అనునపుడు వ్యావర్తిత పూర్వకముగా నాభీహృదయ దేశములందు మీఁదుమీఁదుగా నుంచఁబడిన యుత్తాన సందంశనద్వయమున నభియించునది. 'వెదుకం బడు' అనుదాని కుద్వేష్టితపూర్వకముగా హృదయ దేశమునందు మెల్లగాఁ ద్రిప్పఁబడినట్టి పరాఙ్ముఖ పార్శ్వతల కర్తరీముఖాఖ్య దక్షిణకరమున నభినయించునది. 'ఎవఁడు' అనునది మునుపటివలె, 'కలిగించు' అనునది పరివర్తితపూర్వకముగాఁ బార్శ్వాంతర గతో త్తానిత పార్శ్వముఖపతాకాఖ్య దక్షిణకరముచే, 'బత్తి' యనునది పరివర్తితపూర్వకముగా హృదయమందుఁ జేతులుమోడ్చి పతాక ద్వయముచే 'జోగమునకు''ముత్తికె కడఁగువారల'కు వలె'నభియించ వలయుఁ గాని నాభియందెడమచేయి యుత్తానితముగాఁ బతాక రూపముగఁ జేయవలయు,'సుళువుగాఁ జిక్కు' అను అనునప్డు వ్యావ ర్తిత పూర్వకముగా హృదయముఁ గూర్చి సమ్ముఖాగత పార్శ్వగ తోత్తాన చతురాఖ్య దక్షిణకరముచేత,'అట్టి' యనునది 'ఎవఁడు'

అనుదానికివలె నెడమచేత'ముక్కంటి'వ్యావర్తితపూర్వకముగాశిరము నం దంజలి బంధించి పతాకద్వయముచే 'మేలు' అనునది వ్యావర్తిత పూర్వకముగాసవలనముగా వ్యావర్తితపూర్వ ముఖోత్తానితాకాశద్వ యముచే'మీకు' అనునపుడు పరివర్తితపూర్వకముగ నగ్రమైనట్టియుఁ బురోముఖమైనట్టియు నుత్తానితమైనట్టియుఁ బతాకాద్వయముచేత నభినయించునది. ఆవేష్టితోద్వేష్టిత వ్యావర్తితపరివర్తితములని హస్త కరణములు నాలుగు. వీని లక్షణమును, హంసాస్య సూచీముఖ పరా ఙ్ముఖ పరాశాశిఖర ఖటకాముఖ సందంశన చతురక ర్తరీ ముఖారా ళాది హస్తభేదలక్షణము నిచట గ్రంథవిస్తరభీతిచే వ్రాయఁబడలేదు. యుక్తిబట్టియు సంప్రదాయమునుబట్టియు లోకమునుబట్టియు నభి నయించుదగినది. లోకములో సాధారణముగా నేర్చుతొండమున కెట్ల భినయించెదరో యదే తీరున లోకవృత్తానుసారముగ నభినయించ వలయు. నాట్యప్రయోగమునకు లోకమే ప్రమాణము. సాధారణ ముగా మాటాడునపుడుగాని, పాడునపుడుగాని, గొప్పయాలోచనము సేయునపుడు గాని జనులు నానావిధముగాఁ గన్బొమలు కన్నులు ముక్కు నోరు నాల్క పెదవులు మూఁతి దౌడలు కనుఱెప్పలు మెడ బొమ్మ భుజములు మోచేతులు చేతులు చేతివ్రేళ్ళు అడు గులు మొదలగు నవయవము లాడించుట స్వభావము సుశిక్షిత దేహ సౌష్ఠవములు కలవా రాడినదాట, పాడినదిపాట. ఈ రెండుగుణములు లేనివారెంత గొప్పస్త్రీయముగఁ బాడనీ యాడనీ జనరంజన మంతగాఁ గానేరదు. కాని సంప్రదాయానుసారముగ నున్నచో సుశిక్షితసౌష్ఠవ ములు లేకున్నఁ బండితైకవేద్యము కాకమానదు. 'రమ్మ' అను రెండక్షరము లుచ్చరించుచు నఱచేయి క్రిందువైపుగా బొటన వ్రేలుతక్కఁ దక్కినవ్రేళ్ళు తనకభిముఖముగాఁ బ్రసరింపఁజేయుట సంప్రదాయముగాని యానాల్గుఁ బైకెత్తి మండ తెన కభిముఖముగు నట్లు కుడియెడమలు కాడించినచో లోకరీతిచే రావద్దను నర్థమిచ్చుఁ గనుక విస్వబడీనమాడు 'ర'న్నును మాటునబట్టి చూడఁగలఁడా? లేక

వద్దను నర్థమిచ్చు కరతలామలకన్యాయమువట్టి మానఁగలఁడా? కావున జనుఁడు లోకసంప్రదాయాభినయము ననుసరించకతీరదు. తన యభిప్రాయము నెవ్వఁడించుటకై లోకుల ననుసరించి చతుర్విధాభినయమొనర్చువలయును.అట్లు చేయనియెడల నపాయ సూచనమందుఁ బొగబండి కెఱ్ఱజెండాకుమాఱు తెల్లజెండా చూపిన చందమున వైపరీత్యమగును. సంప్రదాయమునకు వ్యతిరేకముగా గ్రంథరచనముఁగాని, యుచ్చారణముఁగాని,యాచారములుగాని మార్చినచో హాని కలుగుఁగాని లాభముకానేరదు.

సంప్రదాయము :

బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రజాతు లిదివఱకు సంప్రదాయసిద్ధముగా భరతఖండమున నాల్గుజాతు లున్నవి. వానిలో నెన్నియో భేదములు కలవు. బ్రాహ్మణజాతి పదివిధము లం, దవాంతర శాఖాభేదము లెన్నియో కల వాతీరుగానే తక్కిన జాతులుకూడ నానావిధములుగ దేశాచార భేదములఁ బట్టి విభజింపఁబడినవి. ఇపుడు సంప్రదాయసిద్ధ మతాచారములకు విరుద్ధముగాఁ బొడమిన బ్రహ్మసమాజార్యసమాజములచేత నిదివఱకే యెన్నియో కులములుగ నేర్పడి యైకమత్యముం దొఱఁగి హానిం బొందుచున్న భారతీయజనమునందు మఱింత వైషమ్యము చేటుకలుగుటతప్ప లాభ మేమివచ్చెను. శిష్టాచారానుసారులగు ద్విజులయందును శూద్రులలోఁ గొన్ని తెగలయందును బ్రౌఢవితంతువివాహముల నేర్పర్చుచున్న సంఘసంస్కార పరాయణుల యవివేకముచే నేర్పర్చబడిన బ్రౌఢవితంతుజాతి సంప్రదాయసిద్ధ జాతులకు వేఱై భారతీయులలో మఱింత హానికిం గారణ మగుచున్నది. శాస్త్రముకన్న సంప్రదాయము బలీయము. 'శిష్టాచార సంప్రదాయముతో మాకుఁ బనిలేదు. వేదములొప్పుకొన్న యాచారములు సంప్రదాయ విరుద్ధము లైనప్పటికి ప్రకృతకాలానుసారముగ నవలంబించెద' మని వేదబాహ్యము తెలిసీ తెలియ కిప్పటి సంఘసంస్కరణపరాయణులు కొఱమాలిన మార్పులఁ దాము చెడి యెరు

లం జెఱుపఁజూచుచున్నారు. వీరలొనర్చు చెఱుపు నదులు సముద్ర మునఁ గలుపు లెట్టిరంగు చెత్తలవలె లోఁతు ముట్టనేరక వెలితి యొడ్డున మాత్ర మగపడుచుండును. గరిసెడు ధాన్యములో నొకటి రెండు తప్పకాయ్‌లున్న లోఁకేమి? వెనుకటి ఋషులు ప్రౌఢవితం తువులకుఁ బెండ్లి మాన్పించుటకుఁ గారణ మందువలనఁ గొనసాగు చున్న శిష్టాచారము. అందుకు విరుద్ధముగ నడిచి ములుదీసి కొయ్య గొట్టుకొన్న ట్లీడుములందు నవనాగరకుల దుఃస్థితి కనిపెట్టినకొలది తేట తెల్లమగును. పురుషులకన్న స్త్రీలకుఁ-తిండి రెండురెట్లు, ఊహ నాల్గు రెట్లు, సాహస మాఱురెట్లు, కామ మెన్మిదిరెట్లు, స్త్రీల నమ్మరాదు. స్త్రీ స్వాతంత్ర్యమునకుఁ దగదను భారతీయవాక్యములు, మగువల కుండును మాయమర్మము లను మేక్స్పియరుని వాక్యము, 'సాలా వృకాని స్త్రీసఖ్యాని' యను శ్రుతియుం దార్ఢ్యముగ నిపుడు స్త్రీలకు రాజసభలో నధికారమిచ్చుటకు జంకు నాంగ్లదేశీయ పురు షులే సాక్షి. సంస్కృతగర్భయగు వితంతువునకు మళ్ళి పెండ్లి నేయ కుంటచేఁ గలుగు మే ళ్ళాపెకుఁ బ్రసూతిగండముం దప్పించుట - పర మార్థ సంపాదనమున కడ్డుదగులు సంసారభారముఁ దొలగించుట - స్వార్థపరత లేని యామెచేఁ బుణ్యకార్యములఁ జేయించి యామెం దరింపఁజేయుట - యామె మఱి సంతానము కనదు కనుక నున్నవార లకు సమృద్ధిగా నాహారాది సుఖలాభమును మఱియు నీజన్మములో ననుభవించు సుఖదుఃఖములకుఁ గారణము పూర్వ జన్మకృత పుణ్య పాపములనియు, విధినియోగము దాటరాదనియు, జన్మమెత్తినఫలము పరమార్థసంపాదనమే యనియు, నిద్రాహారములు మాత్రమే బ్రతు కున కవసరము లనియు, నిషిద్ధరతి సౌఖ్యము దుష్టవ్యసనమనియు, నొక నిం గవఁగూడిన తనదేహము వాని పరోక్షమున నింకొకని కర్పించుట నీతి కాదనియు, నింకొక జన్మమందు వేదశాస్త్రసమ్మతమున గతించిన తనపెనిమిటినిం గూడవచ్చు ననియఁ, గామసౌఖ్యము వదలలేనిచో భర్తలు గతించినకొలఁదిఁ బెండ్లికి వ్యవసాయండ దనియు, మఱియొక జన్మమున నైనం బెనిమిటిం గలియు నాసతో క్షణభంగురమైన

యీ వనకష్టము నలక్ష్యపెట్టనచ్చు, నియు, నెల్లివిధముల నిష్టా చారానుసరణమే మిగుల శ్రేయ మనియుం దెలిసిన యీ స్తికబుద్ధిగల కుటుంబములయందలి సుశిక్షితలగు స్త్రీలు దుర్భరభర్తవియో గంబు నతికష్టంబున సహించుకొనియైన గర్భాధాన సంస్కారానం తరమున మఱల మార్మనువున కాసింపకున్నారు. శరీరమునకుఁ గలిగిన రోగము మందుచేఁ గుదుర్చుకొని సుఖించునట్లు భర్తృవియోగ దుఃఖము మార్మనువునఁ బోఁగొట్టుకొనరాదా యన నిశ్చయముగ మార్మనువు పెనిమిటి తనజీవితమువఱకుం బ్రతుకునని మార్మనువాడిన దాని కెట్లు తెలియును? భర్తలు గతించినకొలఁది యెందఱుం బెండ్లాడి బెత్తమ్మ కాఁగలదు? కోర్కెకు హద్దుగలదా? చెల్లఁగలిగిన యెన్ని విధముల కోర్కెలు ప్రతిక్షణ ముదయించినప్పటికి మర్యాదాభంగ మగుననియు, లేనికష్టములు తగిలించుకొనవలసి వచ్చుననియు, వివే కులు లో నడంచుకొనుచుండలేదా? కులాగత సంప్రదాయాను సారముగ రాజ్యమున కర్తృఁడు పెద్దకొడు కగుచుండగాఁ దక్కిన పుత్రులు తమ కాభాగ్య మబ్బలేదని చేతులు పిసుకుకొనుచున్నారు, వారిదుఃఖము కుటుంబసహితముగఁ దమ యన్నల యుపాయముల వెదకి కడతేర్చినఁ దీరదా? రాజుకొడుకే రాజు కానేల? యింకొకఁడు సింహాసమునఁ గూర్చుండనొల్లడా? కుడుచుటకుం గట్టుకొనుటకు నేక బాధపడు పేదలకు భాగ్యవంతు లేల తమయా స్తి పంచియీరో! తమకన్న సౌందర్యబలచాతుర్యములుగల స్త్రీపురుషుల నాలుమగ ళ్ళ న్యోన్యమేల యనుభవించనొల్లరో! ఇంతకు నిష్టాచారము దైవనియో గముం దప్పింపఁ బూనుకొన్న సంఘసంస్కార పరాయణుల ప్రయ త్నము తీతువు రాయభారమువలె వ్యర్థము. మఱియు నపహాస్యా స్పదము. కనుక చతుర్విధాభినయము న్సంప్రదాయానుసారముగ జేయవలయు.

ఆధునికయుగము – అస్మద్భాషాస్థితి :

ఎద్దులేచినది, పేడవైచినది, తుప్ప తలదాసి చీపురుకట్టతో దొడ్డి బాగుచేయుచున్నది. ముదుసలివారు పల్దోముకొంచున్నారు. ఫిరం

గులు పేలుచున్నవి, కాకు లఱచుచున్నవి, బడిపిల్లలు చల్దికూడు మెక్కుచున్నారు— అని యీ విధముగ స్వభావవర్ణనము చేయుటయే కవిత స్మృఖ్య మనువారును-'నాకు పాటలూ ఆటలూ అంటే తలనొప్పి, చూ నేరూ, బోగంమేళము చూడకూడ దన్న వాళ్ళలో నేనొఖ్ఖణ్ణిగా, విధిలేక వచ్చింది రాజుగారి బలవంతంపై దిక్కుమాల్ని నౌఖరీ గాని గుల్బీజానీచేత కాను క్లబ్బు రీడింగురూములో పాడించి దాని కైదు వందలు చందావేయించి తక్షణం జమచేయించి, "యస్ దేరీజ్ నో అదర్గో" యిచ్చే సర్కి నా అవస్థ అట్లివ్వక తీరిందికాదు, సాయెబూ! బండికట్టు. నీకు బుద్ధుందా చెప్పేకానూ స్టుపిడ్ బో రేల్వేస్టేషన్కు వెళ్ళి వీరేశలింగం పంతులుగారు వస్తారు, వార్నితీస్కురా. ఏం పాటలు! ఆడవాళ్ళంటే కొంత వినవచ్చు కాని సంగీతపాటకులంటే నాకొళ్ళుమంట. వాళ్ళ వికారాలు వాళ్ళ రుంజుకోవటాలు ఎడ్యుకేషకా? వాళ్ళకు స్టేటస్లేదు. ఇంగ్లీషు ఎడ్యుకేషను లేనివాడికి సివిల్జేష నేముంటుందండీ? సంగీతం అంటె నా కసయ్యంగాని మా అమ్మాయిలకు కుమారసంభవం చెప్పిస్తూన్నాను. డెబ్బయియేళ్ళు శాస్త్రుల్లుగారు బాగాచెప్తాడు. అబ్బా! చూశారా, గ్రామ్యం ఎందుకు రాయకూడదు? నల్లురికి తెల్యాలా? ఐతెలూ మిస్టర్, గణాలు ప్రాసలు వీటికై వ్యర్థపదాలు దోపి మీనిం గ్వాడుచేస్తూవున్నారు. దీని తస్సావలవా, ఆ ఏంవి చేయాలండీ? ఆర్బతునాటు కంపెనీలో పోయినాయండీ పన్నెండువేల రూపాయీలకు పైగా. గాడ్సువిల్!

గ్రామ్యభాషతో అనగా మనవంటి కొంచెము సివిలైజ్డమె న్మాట్లాడే భాషతో కావ్యాలు వ్రాస్తే ఫెల్లో ఆఫ్ యూన్వర్సిటీనిగా వర్ణాక్యులర్ బ్రాంచికి ఆ పొస్తకాలు స్కూళ్ళకు పెట్టించుటకు పైర్వి చేస్తాను. ఆ సబ్జక్టుమీది. ప్రౌఢరజస్వలానంతర వివాహసబ్జక్టు మహా మహోపాధ్యాయులగారిది. డూ యువర్సెల్ఫ్, ఓ థేంక్యూ' ఇట్లు తగుమనుష్యు లాడుకొను భాషం గ్రంథములు వ్రాయవచ్చు ననియు

నాంగ్లేయభాషాపాండిత్యము కొంతఁ గలిగియున్న మాత్రమున గీర్వాణాంధ్రభాషలుగూడఁ గూలంకషముగఁ దెలిసినట్లు వేషములువేసి, తమకు పాండిత్యముం బ్రజీతునేయు బజారుపత్రికల స్వీధిఁబెట్టుచు సభల సిగ్గఱి సొఱుకాయలు తెగనఱుకు నాంధ్రులును - మఱియుఁ బుస్తకములఁబట్టి కొన్ని తెలుఁగుమాటలు వల్లించుకొని తెలుఁగన్న నేమో తెలియని యాంగ్లేయులవద్ద నాంధ్రభాషాపండితులమని నటించుచు నాంధ్రభాషా పరీక్షకులైన యఱువలునుం - తెనుంగుభాస యసుఱు పోసికొనుచున్నారు. శాకుంతలనాటకము విద్యార్థులకుఁ బాఠముచెప్పఁగల గీర్వాణపండితునకు నెలకుఁ బదిహుూప్యములు మాత్రమే వేతనముగాని హేమ్మెట్టు పాఠముచెప్పు నాంగ్లేయభాషా పండితున కైదువందలు రూప్యములు నెలకు వేతనముకదా! ఆంగ్లేయ భాష రాజభాష యగుట చేతఁగదా యంతజీత మిూయఁబడుచున్నది. కేవల గీర్వాణాంధ్రభాషాపండితుల నిప్పటి చెడుకాలములో నెవరు చూచెదరు? వేదశాస్త్రములు సంగీతసాహిత్యరసజ్ఞతయు నడుగంటినవి. మానవ ధర్మశాస్త్రము సంస్కృతమునఁ జదివికొన్నవానికి దమ్మిడియైన రాబడిలేదుకాని యదే యాంగ్లేయభాషలోఁ జదివికొని పరీక్షలో నెగ్గినవాఁడు న్యాయాధికారియొద్ద వాదించుట కర్హతకల్గి నెలకు వేలకొలఁది సంపాదించుచున్నాఁడు. కావుననే కొంపగోడి యమ్ముకొనియైన నాంగ్లభాష భారతీయులు నేర్చుకొనుచుఁ దమ భాషల నిరసించుచున్నారు. తుద కాంగ్లేయభాషలో భగవద్గీతలఁ గూర్చి యుపన్యాస మిడు నేనిబెసంటమ్మగారి పాదములఁ బట్టుచు సంస్కృతమున భగవద్గీతలు బోధించు నాచార్యులంగూడ సరకు నేయకున్నారు. భరతవర్ష పరిపాలకులు భరతవర్షమునందు భారతీయ భాషలనే యుపయోగించి పాలించునెడ భారతీయభాష లన్నియు సమున్నతదశ నందుఁగదా !

కళలు – కవిత్వము :

సంగీతవిద్వాంసులమని బయలుదేఱినవారిలో నూటికిఁ దొంబది తొంబండ్రకుఁ బైగా శ్రుతిలయజ్ఞానములు స్ఫుటముగా నుండబోవు. కవిత్వము నన్నంగీతము నన్నహజముగాఁ బుట్టవలయుఁగాని శక్తిహీను లెంత నేర్చుకొని యంటించుకొన్నను లాభము లేదు. వేనవేలు భాషా పరీక్షయందు నెఱవేరినవారు కలరు గాని సొగసుగా గద్యపద్య ప్రబంధముల స్వతంత్రముగఁ గల్పించి కవితాప్రతిభఁ జూపఁగల కవీశ్వరు లొకరిద్దరైన దేశమంతటం దేలుట కష్టము. కూనిద్ధ్ర ములు దీసి గద్యపద్యములు చదువువారు లక్షలకొలందిగలరు. కాని శారీరసౌష్ఠవయుతులై సభలం చార్యప్రతికమున వేలకొలంది పండిత పామరుల ప్రసంజింపఁజేయువా రొకరిద్దరు జగమున నుంట కడునరుదు. లోకములో సార్వలౌకికులు నాఁబరఁగు కవులు షేక్స్పియర్కాళి దాసులే కదా! కవీశ్వరుల కవితాప్రతిభ వారిగ్రంథములు వెల్ల డించును. మఱియు నొకభాషలోని గ్రంథ మింకొక భాష లోని కర్థము పోసి కించుమించుగ మార్పవచ్చునఁగాన సకలదేశముల జనులకు భూత వర్తమానకాలములం బరఁగు కవీశ్వరుల శక్తి లోకమంతట దెలియఁ బడుఁ గాని యొకని తౌర్యత్రికచాతుర్య మింకొకనికిఁ బరోక్షమున నొక్కమొగిఁ దెల్పఁజాలు యంత్రములిదివఱకును లేవుకదా! ఈశ్వ రానుగ్రహమున నిఁక గనుఁగొనఁబడినప్పటికి నట్టి యంత్రము లభిం పకముందున్న సంగీతపండితులు పెక్కండ్రు జగద్విశ్రాంతకీర్తిఁ బడ యనేరరుకదా! షేక్స్పియర్కాళిదాసుల కావ్యములకన్న సొగసైన కావ్యములెన్ని వ్రాత లోకులకుఁ దెలియని కాలమున ఖిలములై పోయెనో దేవుని కెఱుక! వాచికాభినయరూపమగు కావ్యమునకు గీతవాద్యములకన్నను మఱియు నాంగికాహార్య సాత్త్వికాభినయముల కన్నను గౌరవసంతగా వచ్చుటకుఁ గారణము స్వరసందర్భముం జతు ర్విధవాద్యము న్మఱియు నృత్యముం గ్రమముగ గాయకుని శారీర సంపదయు, న్వాదకుని కరగుణము, న్నటుని నృత్యవిశేషము, నెవ్వండియు నా మువ్వరి విద్యావైశద్యము నన్నభకుఁ గన్బర్చునఁగాని కావ్యము సకలజగము నద్దమువలెఁ జూపుటయేగాక మానవులకు

వివిధావస్థలయందుఁ దలంపు లెట్లుండునో వానింగూడ బయల్వెట్టును. సర్వరూపము లాకర్షించుటకు రూపగ్రాహియంత్రమును, సకల ధ్వనుల నాకర్షించుటకు శబ్దగ్రాహియంత్రమునుం గలవుకాని నానావస్థలయందు బయల్వడని మనుష్యుల తలంపులంగూడఁ దెలుపుటకుఁ గావ్యముకన్న వేఱు యంత్ర మిదివఱకు లేదిఁకనుండఁబోదు. కవితాశక్తింగదా జగమున నెల్లకృత్యములు ప్రబలుచున్నది! కవిత్వము ప్రత్యక్షముం దెలుపుటయేగాక పరోక్షముంగూడ బయటపెట్టుం గావుననే "కోవేత్తి కవితాతత్త్వం శివో జానాతి వా నవా" యని కాళిదాసుఁడును, "నతచ్చాక్షుష్మం నసావిద్యా నతచ్ఛిల్పం నసాకలా నాసా యోగో నతత్కర్మ నాట్యేస్మిన్నవీక్షతే" — యని భరతముని యవధారించిరి. కవిత్వమనఁగాఁ గావ్యముఁ బన్ను నూహ కవిత్వము సహజ కృత్రిమము లని రెండు విధములు. పాంచభౌతిక క్రియలు కల్పించునది సహజము. ఘటపటాది లౌకికకృత్యము లొనర్చునది కృత్రిమము. కావునలోకమునఁ గల్గు సకలక్రియలును దైవికమానుష సంకల్పవశమునసే కలుగుచున్నవి. మేక్స్పియర్కాళిదాసు లంత కష్టపడి యీఁకలి నిదురలైన మఱచి సమస్తైహికభోగముల మానుకొని రాత్రింబవ ళ్ళేకదీక్షతోఁ గావ్యము లెందుకు ప్రవాసినారు? కీర్తికొఱకా? ఎవఁడైనఁ జెల్లిపోయినవెనుక వానిం బైవారు దూషింతురో లేక భూషింతురో కనిపెట్టలేఁడుకదా! ధనమునకా? ఎంతో సుళువుగా మఱి కొన్ని పనులవల్ల ధనము కావలసినంత లభించుఁగదా! భోగమునకా! లోకజ్ఞానమే లేక తనువు మఱచి తదేకధ్యానముతోఁ గోరిన పదమొకటి తోఁచనపుడు కొంపవోయినట్లు విచారించుచు, నొక సందర్భము కుదుర్చుకొనుట కెంతయో గింజుకొని తన్నుకొనుచు, నెంచుకొన్న శబ్దము స్ఫురించినపుడు రాజ్యముదొరికినట్లు సంతసిల్లుచు సంతత మెద్దిమో యాలోచనమున మున్గియున్నవాఁడు ప్రక్కందనవని తాది భోగము లనుభవించుచెట్లు? మోక్షమునకా! శకుంతల పిఱుందల, న్నేమేటు వెట్టియందుం దగులుకొన్నవారికి నిర్విషయ మన స్నెట్లుకుదురును? పరోపకారమునకా? శాకుంతలము న్నేమెట్టుం జదువకున్న ప్రాణుల కాఁకలి తీఱదా లేక నిదురపట్టదా? నీతిఁ

దెల్పుటకా? మంచిచెడ్డలు భాగుగఁ బరిశీలింపక పొ త్తురహస్యముగాఁ జేయరా, దెదుటివారల మనసు కనిబెట్టకచేసిన పొందు దుష్యంతు నేకాంతముగఁ గలసిన శకుంతలకువలె వికటించును; మఱియుఁ బరునిఁ జంపి వాని సొత్తాక్రమించుకొనరా, దట్లొనర్చిన వాఁడు హేమమెట్లు పినతండ్రివలెఁ బొలియింపఁబడునని - శాకుంతలమందు, హేమమెట్లు నందుఁ దెలుపఁబడిన యీ రెండునీతుల శ్లోకములో నెఱుఁగని వారెవరు? క్రొత్తవాని నమ్మకొని వాని రహస్యముగఁ బెండ్లాడి వాని వెంబడిఁ బోవ కా మర్మ మెవ్వరికైనం దెలియనీక మిండతవలె నీడు వచ్చిన కన్యక యెవరై యుండును? మఱియుఁ దానన్యాయముగ నొరుని గొట్టినం దనపైఁ బరులు పగపట్టెదరని పిచ్చివానికిఁ దక్క నితరులకుఁ దెలియదా? లోకులందఱికిం దేట తెల్లమగు నిట్టి నీతులకై కొండం ద్రవ్వి యెలుకం బట్టినట్లు కవీశ్వరులు వృథాప్రయాసమున నంతలేసి గ్రంథముల రచింపనేల? సమస్త జగత్కారణమగు శక్తి యెద్దియో వాగ్దేయకారాది కవిరూపమున నూహించుచు వ్రాయుచుం బాడుచు నాడుచు వాయించుచు సకలకర్మముల నాచరించుచు, వేయేల, సర్వ జగద్రూపమై సత్త్వరజస్తమో గుణములం దనలోఁ దా నాటాడు కొనుచుండును. అందులకే కారణ మూహింప మానవుల కలవికాదు.

నరుల ఊహాపోహములు :

జ్యోతిష్కులు గురుశుక్రయోగంబున నిట్టి వింతలు లోకంబున జరుగవచ్చుననియు - డెబ్బది పదునొకండు కోట్ల నలువది పన్నెండు లక్షల, తొంబది పదుమూఁడు వేల, రెండుమ్రోవ్వాతిక యోజనముల దూరమున భూగోళమునుండి శుక్రమండల మున్నదనియు -నందులోఁ గాల్వ లగపడుచున్నట్లున్నవి కనుక తప్పక మనుష్యులు నందు రేమో యనియుం-గోతలు గోయు గణితశాస్త్రజ్ఞులు భూమి యైదువేల మైళ్ళు చిల్లర యించుమించు దళసరిగనున్న దా నడుమ నగ్నినీరున్నది నామాట నమ్మఁబోవనిచో నచటికిఁ బోయిచూడుఁడు మీకే బోధ పడుననియు - చరిత్రకారులు పోల్చిచూడఁగా నాంధ్రాంగ్లేయ శబ్ద ములు ప్రథమాక్షర సంబంధముఁబట్టియు నుభయభాషలలో నీట్టు, ఈను శబ్దములు సమానరూపార్థముల నుంట చేతను, మఱియు అబ్బ,

ఆము శబ్దముల సమాన రూపార్థములం బట్టి మఱికొన్ని కారణముల వల్ల నాంధ్రాంగ్లేయులుగాని యాంధ్ర తురుష్కులుగానిపి. హూణ శకమునకు ముందు మూడులక్షల మానముల పన్నెండు దినములు దాదాపుగా బహుశా ఒక్క కులములోనివారై హిమాలయము డెప్పె నడిమిలో నుండియుండవచ్చు ననియు - పరిణామవాదులు వానర నరశబ్దముల నంత్యాక్షరములు సమానము లగుటచేతను మఱియు నుభయజాతుల చేష్ట లించుమించు నొక్కలాగుంటచేతను వానరజాతినుండి నరజాతి రూఢిగఁ బుట్టియుండవచ్చు ననియు- నిట్లు వివిధ శాస్త్రజ్ఞులు జాత్యంధు లేనుగుం బోల్చున ట్లూహించుచుం దురు. దైవమాయననుమానమున నెఱుంగ నేరితరము? మిడతంభొట్ల శకునమువలెఁ గొందఱి యూహలు గుఱికిబెత్తె డగుచుండును. మొత్త ముపై మానవులు తెలిసీ తెలియనివా రనుట కే సందియమున్లేదు.

మహాకవుల సందేశము :

మఱియు నుదాత్తిశయంబున లేని వస్తువులు నిజముగఁ గాన్పించు నట్లు నజ్ఞానదశయందు స్వప్నావస్థయందుఁబోలి తనకంఁటె నన్యమెఱుం గని నిత్యముక్త శుద్ధబుద్ధస్వరూపుఁడగు జీవున కాత్మరూపకమగు జగత్తు తోఁచుచుండును. కాని వైరాగ్యము లేక ప్రజ్ఞానదశయందు మదమడిగినపిదప స్మఱియు నిదురమేల్కొన్న పిమ్మట న్వికారము లగపడన ట్లీలోకవిచిత్రము కాన్పించకుండును.సచ్చిదానందస్వరూపుఁ డగు పరమాత్ముఁ డొక్కఁడె మిగులుననుచుఁగాని,మఱియు సముద్రపు టొడ్డునఁ బలుతెఱంగుల నిసుక గాలిచే రూపించుతీరున మనుష్యులు పరవశులై దైవవశంబున వివిధస్థితుల మారుచున్నారనుచుఁగాని, 'కర్తా భోక్తా జనార్దన' యనుచుఁగాని, యీ ప్రవాక్యము తెలిసికొను వారు సంసారదుఃఖము నంటరను వేదాంతముం గాళిదాసకృతుల బోధించుచున్నది. షేక్స్పియరుని కృతులవలన సంసారము 'దుఃఖ భూయిష్ఠము' మానవులది యనుభవించకతీఱదు, పాపాచరణమున నిత్యనరకముం బుణ్యమున నిత్యానంద పదవియుం జీవులకుఁ బర మాత్మునిచే నొసంగఁబడునని బోధపడుచున్నది.

సత్కావ్యలక్షణము :

కావ్య మననేమో యనేకు లనేకవిధములం బ్రాచీనాలంకారి కులు తెల్పిరి. అం దిష్టార్థోపేత మగు పదావలి కావ్య మను దండి వచనమే మేలు. ఏమనఁ బ్రతిశబ్దమున కెద్దియో యర్థము లేకపోలే దా యర్థబోధమున నెద్దియో రస ముప్పతిలకమానదు. గుణదోషాలంకార ములు వివక్షామూలములు. ఒకప్పుడు గుణము దోషముగను, దోషము గుణముగను, నలంకారము హేయముగను మాఱెడును. అన్న మజీర్ణ మున విషమగు, విష మొకప్పుడు పథ్యమగు. శవాలంకార మసహ్య మగును. మనసున కింపగు శబ్దార్థములు కావ్య మనఁదగును. భరత ముని చెప్పిన విభావానుభావ వ్యభిచారి సంయోగమునఁ గల్గు తొమ్మిదిరసములలో నుత్తమజనులం గాన్పించు వీరశాంతకరుణలు సత్త్వగుణప్రధానములు. మఱియు నధమజనులందోఁచు శృంగారబీభత్స భయానకములు తమోగుణప్రధానములు. ప్రతి వస్తువునం దెద్దియో రసము ప్రధానముగను మఱియుఁ దక్కిన రసముల ప్రధానముగ నుండకతీఱదు. చక్కెరయందు మధురరసము ముఖ్యముగఁ దోఁచు,నుప్పు మొదలగు చవు లడంగియుండును. జనుల కేశబ్దార్థసమూహము వలన మనసుల కుల్లాసము కలిగి సత్కర్మాచరణమున కుత్సాహముపుట్టునో యట్టిది సత్కావ్యము. జనులకు భయశోకజుగుప్సాక్రోధములం బుట్టించి దుర్మార్గమునకుఁ బురికొల్పునది యసత్కావ్యము. మద్యమాంసా శనులై పరదారధనమ్ము లపహరించుచు మోసంబున యథేష్టంబుగఁ జరించు దుర్మార్గుల సుఖస్థితి వర్ణించుట లోకులం దుర్మార్గమునకు రేపకమానదు. లక్షణవిహీనముగ యథేష్టముగ వ్రాయఁబడిన పుస్తకములు కళాశాలలం బాలురకు మప్పుట. వేశ్యాకన్యల నిల్లాం డ్రఁగా నుంచుకొనుట. ఇల్లాండ్రు యథేచ్ఛ నసంచరించునప్పు చూచీ చూడనట్లు నోరెత్తకుండుట, వర్ణనియమము మాని యన్నిజాతులు కలసి తినుచుం బరస్పరవివాహము లాచరించుకొనుటయో యవశ్య కర్తవ్యమనుట, స్త్రీపురుషులు పెండ్లి మాని వావివరుసలులేక యథేష్టవిహారము సల్పినచో నెన్నియో దుఃఖములు తొలఁగి జనులు బాగుపడదరనియు యుపన్యసించుట, పరలోకము లేదని రూఢిగనమ్మి

సుఖపడుటకొఱకెట్టి దుష్కార్యమైనఁ జేయుట, తాఁజెడుటయే కాక పరులంగూడఁ జెఱుపఁబూనుట, ధనార్జనముకై యెట్టి నీచకార్యము లైన నొనర్చుట, పూర్వాచారముల నెవ్వక్కిరించుట, కల్లుద్రావుట, మాంసము తినుటయు, నిప్పటి నవనాగరకులలో బుట్టుచున్న తెవుళ్లు. స్వదేశోద్ధారణమునకై పాటుపడుచున్నట్లు కన్పట్టుచుఁ దగు మనుష్యులవలెఁ బైకిఁ గాన్పించుచుఁ, బ్రభుసన్మానము వడయుటకై తోటివారి నెంతో హింసించుచుఁ, దాఁబట్టిన కుందేటికి మూఁడే కాళ్ళని మొండివాద మొనరించుచుం, బ్రాచీనమతము నిరసించుచుఁ, బాశ్చాత్యాచారముల నర్చించుచు, నాగరకాగ్రణ్యులమని విఱ్ఱవీఁగు చు మానమర్యాదలు లేక గేదెపెయ్యయు నాఁబెయ్యయుఁగాక దిక్కుమాలిన పెయ్యయై నవీన భారతీయజనము కలివశంబున నవశంబై యుభయలోకభ్రష్ట మగుచున్నది. ఇఫుడు భారతీయ ప్రజయం దే రసముఁ గాన్పించుట లేదుగాని నీరసము మాత్రమగపడుచున్నది. తన లోని కోర్కె పరులకుఁ దెల్పుటకుఁ జతుర్విధాభినయంబు లుపయోగింపఁబడుచున్నవికదా ! అవి సమయోచితములై సరసములుగా నుండవలయును. ఇజ్జగన్నాట్యరంగమున మానవులు యథోచితముగ నటించనియెడ వైపరీత్యమున రసాభాసముగ నగుబాటుం బ్రజాపీడయు నగును. జనులందు మహారాజు బట్టమెడఁకుజుట్టికొని దీనదృష్టితోఁ జేతులు జోడించి సాష్టాంగపడి 'క్షౌరము చేయుటకు విచ్చేయఁ బ్రార్థించెద'నని మంగలిం బిలుచుట, కాల్వలూడ్చు చచ్చుడివాఁ డాకస్మికముగా శిఖాయజ్ఞోపవీతముల ధరించి స్నానమొనరించి శ్రోత్రియవేషముతో 'శ్రాద్ధ మొనరించెద, బ్రాహ్మణార్థమునకై రం'డని వైదికులం బిల్చుటయు, డెబ్బదేండ్లవాఁడు పిన్నవయసు వానివలె నెనిమిదేండ్ల కన్నెకుఁ బుస్తెకట్టుటయు,బోడతెంపి తలపెంచు కొని పసుపుబొట్టు కాటుక లుంచుకొని కాళ్ళపారాణితో ముత్తైదులం బిల్వనేఁగుట, బ్రాహ్మణుఁడు సేవకావృత్తిఁ జేయుట, కుక్క నందల మున నిడి యూరేఁగించుట, న్యాయాధికారి లంచగొండి యగుట, నూత్నయౌవనసన్నిపాతుఁడు ధర్మాధికారి యగుట, ప్రభువు విద్యా హీనుఁ డౌట, కూటికై వేదాంతము చెప్పుట, బండబూతు ప్రహసన

లం బ్రచురించుట, తద్దినము మ్లేచ్ఛభాషతో జరుపుట, బాలుఁ డుపన్య సించుట, క్షత్రియుఁడు ముట్టెత్తుకొనుట, యవిద్వాంసుఁడు సభా ధ్యక్షుఁ డౌట, మగనాలు లంజెవేసమున నగపడుట మొదలగు సంప్ర దాయ విరుద్ధవేషము లూనరాదు. శృంగారమున విధ్యుక్తముగాఁ బెండ్లాడిన యాఁపెతోఁ విహరించుటయు, హాస్యమున-సూనృతవ్రతుఁ డన్యులచేఁ గల్ల బోతని యపహసింపబడునెడ నందస్మితము చేయు టయు, వీరమున సాధుసంరక్షణాకై ధర్మయుద్ధమున నసుఱుఁ గోల్పోవుటయుఁ, గరుణయం - దాపద న్మగ్గిన సజ్జనులం గాంచి కంట నీరిడుటయు, రౌద్రమున - సజ్జనాపకార మొనర్చు దుర్జనులం గని బొమముడిపాటుఁ గావించుటయు, భయానకమున - దుష్టసంపర్కము నకు వెఱచుటయు, బీభత్సంబున - సజ్జనోపద్రవముఁ గనుఁగొని మూర్ఛిల్లుటయు, శాంతంబున - సప్తవ్యసనముల కోరసిల్లుటయు నుత్తనుస్థితులనఁబడు. ఇట్లు నవరసంబు లగపడ్చు సజ్జనుల నడువడి న్వర్ణించు నిర్దుష్ట శబ్దార్థసమూహము సత్కావ్యంబు నాఁబరఁగు. అట్టి సత్కావ్యంబు లొనర్చువారు సుకవులు. షేక్స్పియరుని కృతులందు 'నీయిష్టానుసార' మను (As you Like It) నాటకమునుఁ 'గొరియలేన స్సను' (Coriolanus) నాటకమును సత్కావ్యములు. కాళిదాసకృతు లందు రఘువంశ, కుమారసంభవ, మేఘసందేశములు సత్కావ్య ములు. రఘువంశ, కుమారసంభవ, మేఘసందేశము లొనర్చిన కాళి దాసు వేఱు - నాటకత్రయమును, శృంగారతిలక ర్తుసంహారములఁ జేసిన కాళిదాసుఁడు వేఱు - తక్కినవి చేసినవాఁడు వేఱని నాకుఁ దోఁచెడును. మూఁడువేల యేండ్లక్రిందట రఘువంశ, కుమారసంభవ, మేఘసందేశము లొనర్చిన కాళిదాసుఁడు పరమభాగవతుఁడై బమ్మెరపోతనామాత్యునివలె స్వతంత్రుఁడై యుండవచ్చు! ఈతఁడే జగత్ప్రసిద్ధిఁగొన్న కాళిదాసుఁడు. కానిచో నట్టి సత్కావ్యప్రవృత్తి యతనినుండి కానేరదు. నాటకత్రయము శృంగారతిలక ర్తుసంహారము

లం జేసిన యతఁడు పదాఱువందల యేండ్లకు ముందుగాఁ గృష్ణదేవ రాయాస్థానకవియగు పెద్దనామాత్యునివలె భోజమహారాజాస్థాన విద్వాంసుఁడై రాజప్రీతికై నాగరశృంగారప్రధాన కావ్యంబు లొనర్చెననవచ్చును. మిగిలినవాఁ డెవఁడో వేయేండ్లక్రిందటి గొండ రాజుల యొద్ద బండబూతులాడు మొండిపండితుండు కావచ్చును. కాళిదాసుని పేర బయల్వడు ప్రహసనము ముద్రింపఁబడి ప్రచురింపఁ బడుట భారతీయగౌరవమున కెంతయో లోపము. రఘువంశమున శ్రీరామచరిత్రాంతమువఱకునుం, గుమారసంభవమున మొదటియెని మిది సర్గలును, పూర్వమేఘము – నుత్తరమేఘమున గొంతయు నొ్మదటి కాళిదాసుకవిత్వము. తక్కినభాగము లల్పకవి విరచితములు. కాళిదాస కావ్యములలో రఘువంశమునందు శ్రీరామచరిత్రాంతము వఱకుఁగల భాగము, నాటకములలో విక్రమోర్వశీయమును, షేక్స్పియరుని నాటకములలో 'నీయిష్టానుసారము' గావ్యంబుల 'లూక్రీసీ చెఱయు' నిరుపమాన కవితాప్రతిభ కాటపట్టులు. కాళీదాసవిరచిత రఘువంశము వంటి సొగసైన కావ్యము జగమున కరుదు గావున లోకములోని యెల్లనాగరికులు తమభాషల కద్దాని మార్చుకొనుట శ్రేయము.

రసపోషణ సామ్యములు :

నవరసము లొండొంటఁ గలియక కేవల మొకటిగా దేని మట్టున కది నిలువనేరదు. కావున నీగ్రంథమున నొక రసమునకు మారుగ నింకొక రసమున సొగసు లందందఁ గూర్చఁబడియుండ వచ్చును. షేక్స్పియరా-కాళిదాసుల యూహ యించుమించు సరి పోవుట.

నవరస తరంగిణి

OR

BEAUTIES OF SHAKESPEARE

AND

KALIDAS

BEAUTIES OF SHAKESPEARE

HONOUR

ALL IS WELL THAT ENDS WELL. *Act. III. Sc. V.*

The honour of a maid is her name and no legacy is so rich as honesty. 1

Act. V. Sc. iii

Let's take the instant by the forward top,
For we are old, and on our quick'st decrees
The inaudible and noiseless foot of time
Steals ere we can effect them. 2

ANTONY AND CLEOPATRA, *Act. III. Sc. XI.*

When valour preys on reason,
It eats the sword it fights with. 3

Act. V. Sc. ii

it is great

To do that thing that ends all other deeds
Which shackles accidents, and bolts up change;
Which sleeps, and never palates more the dung,
The beggar's nurse and Caesar's. 4

పేక్ష్పియరుని కవిత్వ మందలి సొగసులు

వీరరసము

వ॥ సన్యయొక్క గౌరవమాపై విశేషము-సుఖీయుఁబరును నంటిద్దియె
శ్వర్యమే.దాయమున్దాదు॥ 1

గీ॥ .అవసరంపు వంగినతల.నందు కొంచ।
.మేలన సన్మృద్ధులము మన.మింకే-మనదు।
..శ్రేష్ఠమవిభుల మనము .నేయకేమును।
.జరుగుసన్న గఁగాల.ని.శ్శబ్దపదము॥ 2

ద్వి॥ .వీరత్వ మూహాదో.నిడి నేయునప్పుడు।
.హోరొన చెఁడు.వాలుఁ.బొడవి భక్షించు॥ 3

గీ॥ .తక్కు-పనుల నెల్ల.జక్కాఁడుకార్యము।
.నేతగొప్ప-యద్ది-.చేట్లుకట్టు।
.మూఁపుపడ్డుఁగుస్కు .మఱి,వేఁడతినఁబోదు।
.వేదకు దొరకింక .దాచియగును॥ 4

His legs bestrid the ocean ; his reared arm
Crested the world ; his voice was propertied
As all the tuned spheres, and that to friends ;
But when he meant to quail and shake the orb,
He was as rattling thunder. For his bounty,
There was no winter in't ; an autumn't was,
That grew the more by reaping ; his delights
Were dolphin-like ; they showed his back above
The element they lived in : in his livery
Walked crowns and crownets ; realms and islands were
As plates dropped from his pocket. 5

Saucy lictors
Will catch at us, like strumpets; and scaldrhymers
Ballad us out o'tune : the quick comedians
Extemporally will stage us, and present
Our Alexandrian revels. 6

AS YOU LIKE IT *Act. I. Sc. II*

I beseech you, punish me not with your hard thoughts, wherein I confess me much guilty to deny so fair and excellent ladies anything. But let your fair eyes and gentle wishes go with me to my trial; wherein if I be foiled, there is but one shamed

సీ॥ .వానిపాదంబులు .,వార్నిధి కీరు,కెలం.కులను
ఁగాపాడుచుఁ .నిలిచియుండె।
ఁ.దనరారువాని యొ. త్తినచేయి జగమున.కు,స్ఫు
రాయిగ-వాని.గొంతు,పాడు।
.చున్నగోళంబుల .తెన్నునశ క్తి,మై .వెలయ-
వెండియునద్ది- .విహితులకడ।
.ఁగాని-మండలములఁ.గదలించి,భేదింప
ఁ.దలఁచిన-వాఁడుగ.ర్జ-లెడు పిడుగు।
.వాని,యీవిన్గూర్చి-.దానిలోన,స్నేహు.కలుగ-
.దయ్యదిపంట .కాలమయ్యె।
.ఁగోసినకొలఁదియుఁ.గొనసాఁగునయ్యది-
.వానివేడ్క-లు గండు.మీఁదువోలు॥

.నవ్వివానివెన్ను .నగపఁచ్చఁదామున్న।
.దానికన్నఁబైకి-.వానియడపు।
నంగుఁబెట్ట-గూళ్ళు.లుఱిగె-రాజ్యంబులు।
.వానిజేబుఁగండ్లు .పడు,చిన్నికలు॥ 5

సీ॥ పట్టుకొందురు ఁంజెల.,ఁబగిదివనల।
ఁ.,జెనఁటిబంట్లు-కుకవులుమీ.మిత్రు-కల్ప।
.నా,చణ ప్రహానన కార్లు.నాటకంబు।
.కట్టెదరుమనపై నాశు.కవితఁజెప్పి॥ 6

వ॥ మిమ్మ్ము బతిమాలుకొనెద-మీకూళతలంపు లనన్నిష్ఠిఁపకుఁడు-
నేనియ్యెడనంత చక్క-నిమతింత గొప్పయగాఁడువారికెద్దియు,నిరా
కరించుట నేరమనిచెప్పుకొనియొన-ఁగాని-నాప్రసిక్తకైనాతోఁగూ

that was never gracious; if killed, but one dead that is willing to be so. I shall do my friends no wrong for I have none tolament me; the world no injury, for in it I have nothing; only in the world I fill up a place, which may be better supplied when I have made it empty. 7

CORIOLANUS *Act I. Sc. I*

I sin in envying his nobility ;
And were I anything but what I am,
I'd wish me only he. 8

Sc. iii.

I pray you, daughter, sing ; or express yourself in a more comfortable sort : if my son were my husband I should freelier rejoice in that absence wherein he won honour, than in the embracements of his bed where he would show most love. When yet he was but tender-bodied, and the only son of my womb ; when youth with comliness plucked all gaze his way; when for a day of Kings' entreaties, a mother should not sell him an hour from her beholding; I,—considering how honour would become such a person; that it was no better than picture-like to hang by the wall, if renown made it not stir, — was pleased to let him seek danger where he was like to find fame. To a cruel war I sent him ; from whence he

డమిాసోయగపు చూపులున్మిమంచి కోర్కులు ప్రాణిండు-నేనం
దోడితినేని-యెప్పటి కదృష్ట హీనుండొకండు మాత్రములజ్జింపఁబ
డును - నేఁజంపఁబడినచో నట్లగుటకుంగోరుచున్న వాఁడే,మడియిం
పంబడును-నామిత్రులకునే నెగ్గునలుపఁబోవ - నేమన-నన్గూర్చియే
డ్చువారు నాకెవరున్లేరు-జగమునకుఁగీడొనరింప-నందునా కెద్దియు
లేదుగనుక-లోకములో నొకిస్థలము మాత్ర మూక్రమించుకొం
టి నచనేసు త్తఁజేసినప్పుడు-తగునట్లు ప్రతిక్రచేయఁబడును॥ 7

గీ॥ .వాని,ఘనతఁజూచి .నేనోర్వలేకుంట।
.చేతఁ,బాతకంబు ఁ.జెందినాఁడ।
.నేనునేనుఁగాకిఁ. కేదియైన స్మృతి।
.వాఁడె నేనగుటకు .,వాంఛ గొందు॥ 8

వ॥ నిన్నటిమాలెన గ్గోడలా పాడుము లేకుల్లాసముగామాట్లాడుము-
వాఁడేనాపెనిమిటి యైనయెడ- నెజ్జుపై బిగికౌగిలింపులచేఁ బేమ
చూపుటకన్న-వాఁడు జయమందుటకై నన్వీడనాడినచో మఱింత
యెక్కుడుగా సంతోషించెదను-వాఁడు లేతశశీరముకలిగి-నాకొం
క్కఁడేకొడుకైనప్పుడును-వయ సందము వాని త్రోవనెల్ల ,చూ
డ్కి- ,నాకన్నిఁకంచి నఘుడు- దినమెల్ల రాజు బతి మాలినప్పటికి
గడియయైన వానిందన కనుల యెదుట నుండి తల్లి యెడఁబా
యఁగూడనప్పుడున్ గీర్తియట్టివాని నెట్లలంకరింఘునో యనియ-

returned his brows bound with oak. I tell thee daughter, I sprang not more in joy at first hearing he was a manchild than now in first seeing he had proved himself a man.

Vir. But had he died in the business, madam; — how then ?

Vol. Then his good report should have been my son ; I therein would have found issue. Hear me profess sincerely, had I a dozen sons, each in my love alike, and none less dear than thine and my good Marcius, I had rather have eleven die nobly for their country than one voluptuously surfeit out of action.

Act. II. Sc. i.

(1) Death, that dark spirit, in's nervy arm doth lie,
